## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:166 | బుధవారం జనవరి 7, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## రాయలసీమకు జగన్ చేసిందేంటి?:

### నిమ్మల రామానాయుడు




అమరావతి: ఐదేళ్ల పాలనలో రాయలసీమకు ఏం చేశారో చెప్పే ధైర్యం జగన్‌కు ఉందా? అని మంత్రి నిమ్మల రామానాయుడు ప్రశ్నించారు. పూర్తికాని ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారని విమర్శించారు. తెలుగు రాష్ట్రాల నదీ జలాల పంపిణీపై మంత్రి నిమ్మల ప్రజంటేషన్ ఇచ్చారు. “ఐదేళ్ల జగన్ పాలనలో ప్రాజెక్టులపై నిర్లక్ష్యం వహించారు. సాగునీటి రంగానికి వైకాపా సర్కారు ఎంత ఖర్చు చేసిందో చెప్పలేని పరిస్థితి. పేజి 2లో

## బ్లోఅవుట్ ప్రమాదం.. సీఎం చంద్రబాబు సమీక్ష

- అధికారుల సమీక్ష: ఇరుసుమండలో గ్యాస్ లీకేజీని అరికట్టేందుకు తీసుకుంటున్న చర్యలపై హెూంమంత్రి అనిత, సీఎస్ విజయానంద్‌తో సీఎం చర్చించారు.
- ప్రజలకు భరోసా: ప్రమాదం పట్ల ప్రజలు భయాందోళనకు గురికాకుండా, వారికి ఎప్పటికప్పుడు వాస్తవ పరిస్థితిని వివరించాలని సీఎం సూచించారు.
- బాధితులకు వసతులు: ఇళ్లు వదిలి వెళ్లిన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉందని స్పష్టం చేశారు.
- రైతులకు పరిహారం: మంటల కారణంగా కాలిపోయిన కొబ్బరి చెట్లకు తక్షణమే పరిహారం అందించాలని ఆదేశించారు.

పేజి 2లో





## ఇరుసుమండలో అదుపులోకి రాని బ్లోఅవుట్..

### కొనసాగుతున్న ఫైర్ ఫైటింగ్



- తీవ్ర ప్రయత్నాలు: మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చేందుకు ఓఎన్జీసీ సిబ్బంది, అగ్నిమాపక దళాలు శ్రమిస్తున్నాయి.
- నీటి మళ్లింపు: మంటలను ఆర్పడానికి గూడవల్లి పంట కాల్వ నుంచి పైపుల ద్వారా నీటిని భారీగా తరలిస్తున్నారు.
- రంగంలోకి నిపుణులు: రాజమహేంద్రవరం, నర్సాపురం ఓఎన్జీసీ బృందాలతో పాటు ఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం ఘటనా స్థలికి చేరుకుంది.

మలికిపురం: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇరుసుమండ బ్లోఅవుట్‌లో మంటలను పూర్తి స్థాయిలో అదుపులోకి తెచ్చేందుకు ఓఎన్జీసీ సిబ్బంది సహా అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. గూడవల్లి పంట కాల్వ నుంచి పైపుల ద్వారా నీటిని మళ్లించి మంటలను అదుపుచేస్తున్నారు. రాజమహేంద్రవరం, పేజి 2లో

# ఆ ఉద్యోగిని అబాసు పాలు-


## అపనిందలు

### రూ.. ఆర్పడానికి కోట్లలో బేరం..??



## మెప్పించి ఒప్పించేందుకు..

[redacted]
















2లో..


## ఆ ఉద్యోగిని అబాసు పాలు--!! అపనిందలు రూ.. ఆర్పడానికి కోట్లలో బేరం..??


# మెప్పించి ఒప్పించేందుకు.. ఉడుం పట్టు ..!!













మొదటి పేజీ తరువాయి


**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ జనవరి 6 జనసముద్రం న్యూస్**

ఏపీ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అన్నింటా ఒక ఎత్తు పాలన అమలు చేస్తే.. మహిళల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతుంది ఎవరైనా మహిళల పట్ల రాష్ట్రంలో అసభ్యకరంగా ప్రవర్తించిన అవమానానికి గురిచేసిన వారి పట్ల తీవ్రమైన కఠిన చర్యలు తప్పు వని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసే ప్రకటనలు ఒక ఎత్తు అయితే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మహిళల భద్రత పట్ల రెండు ఎత్తులుగా తీవ్రంగా ప్రకటిస్తున్నది నిజం.. అయితే క్రమశిక్షణకు మారుపేరుగా నిలబడి ఉందన్న జనసేన పార్టీ కి. చెందిన నాయకులు ప్రజాప్రతినిధులే ప్రజా పాలన మరిచి అసభ్యకరంగా ప్రవర్తిస్తూ మహిళల పట్ల లైంగికంగా వేధింపులు చేస్తూ వారిని అభాష్పాలు చేస్తూ అపనిందలకు గురి చేయడం అన్నది క్రమశిక్షణ గలిగిన జనసేన పార్టీకి మాయని మచ్చ అని చెప్పవచ్చు.. ఇది పుట్టుమచ్చ అనుకుంటే మాత్రం పప్పులో కాలేసినట్టే ప్రజలు చేత ఎన్నుకోబడిన ప్రజలను పాలించే పాలకడే ఆ పార్టీకు అపనింద మచ్చను తెచ్చి పెట్టాడు అన్నది అందరూ గుర్తించ దగ్గ విషయం...

వివరాలు లేకి వెళ్ళితే:- ఇది ఎక్కడో కాదు ఏపీ రాష్ట్రంలో జనసేన పార్టీ కూటమి ప్రభుత్వంలో గెలుచుకున్న రైల్వే కోడూరు నియోజకవర్గం ఎస్సీ కాంసెన్సీ లో ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధి ప్రభుత్వ విప్పు ఓ మహిళ చిన్న ఉద్యోగుపై చేసిన ప్రేమ రాచలీల, ఆమె జీవితానికి మచ్చ తెచ్చి అబాసపాలు చేసి అపనిందలతో ఆ మహిళను నియోజకవర్గంలో నిలిపారున్నది కూటమి ప్రభుత్వం జనసేన పార్టీ ఏ దీనికి నిలువెత్తు సాక్ష్యం.. ఈ అపనిందా బట్టబయలు కావడంతో నియోజకవర్గంలోని జనసేన పార్టీకి చెందిన ప్రభుత్వ విప్పు చిన్నపాటి ఉద్యోగిని బెదిరింపులతో లొంగదీసుకుని ఆమెని అభాష్పాలు చేసిన వైనం నియోజకవర్గంలో నేడు సంచలనం రేపుతుంది.. గత కొన్ని నెలలుగా ఈ వ్యవహారం పార్టీ ఇంచార్జ్ కుటుంబంలోనూ ప్రభుత్వ విప్పు మధ్య తీవ్రమైన విభేదాలు చర్చిలకు దారితీసింది. దీనిని మభ్యపెట్టేందుకు రూపుమాపడానికి కోట్లలోనే బీర సారాలు చేస్తూ అభాస అభాస పాలైన మహిళతో చర్చలు జరిపే అందుకు మంచి.. ‹ఉడుం పట్టే‹.. పడుతున్నారు, అయితే రోజురోజుకు సన్నగిల్లుతుందన్న వారి ఆలోచనలు బెడిచ్చి కొట్టి ఈ అపనిందలు ఊపు వ్యవహారం నియోజకవర్గంలో ఎక్కడ చూసినా ఏ నోట విన్న ఇవే చర్చలు జరుగుతున్నాయి.. ఆ చిన్న ఉద్యోగినికి కోట్ల మేర అపనింద కప్పం కట్టి ముసుగు వేసేందుకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కుటుంబం ప్రభుత్వ విప్పు పడుతున్న పాట్లు వర్ణనతీతంగా ఉన్నాయి.. ఒకానొక దశలో ఇంచార్జి కుటుంబ సభ్యులు మహిళకు అపనింద చేయడమే కాకుండా పార్టీకి తుడుపరాన్ని మచ్చని ఏర్పరిచి మా కుటుంబ పరువు తీసావ్ అన్న నెపంతో ప్రభుత్వ విప్పుపై కుటుంబ సభ్యులు మొత్తం అడపాదడపా నాటి నుంచి నేటికీ చివాట్లు పెట్టి చిన్నపాటి దేహశుద్ధులు కూడ జరిగినట్టు నియోజకవర్గంలో అక్కడక్కడ గుసగుసలు పడుతున్నట్లు కూడా తెలుస్తుంది.. సుమారు రెండు దశాబ్దాలుగా రైల్వే కోడూరు నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపుకు బిటలు వారాయి 2024లో కోటమీ ప్రభుత్వం రైల్వే కోడూరు ఎస్సీ నియోజకవర్గంలో జనసేన పార్టీకి టికెట్ కేటాయించి ఆ పార్టీ గెలుపుకు నియోజకవర్గ ప్రజలు నాంది పలికారు.. అయితే ఎంపిక విషయంలోనూ ఇంచార్జ్ తనకు తన కుటుంబానికి అన్ని రకాల బానిసగా( పాలేరుగా) ఉండే అభ్యర్థిని ఖరారు చేసుకుని గెలిపించడమే కాకుండా ప్రభుత్వ విప్పుగా కూడా పట్టుబట్టి తెచ్చు కున్నాడు.. అయితే ప్రభుత్వ విప్పు పాలన మరిచి ఆ కుటుంబానికి నమ్ముకున్న పాలేరు అన్నది కూడా మరిచి ప్రేమలో పడడం విశేషం ఇది జనసేన పార్టీకి తెచ్చిన పెద్ద అవమానం..!! పంచాయతీ శాఖలో అకౌంటెంట్గా పనిచేసే ఒక చిన్న పాటి ఉద్యోగిని బెదిరించి ప్రేమించడం కాకుండా పెళ్లి చేసుకుంటామని నమ్మబలికి దోచుకోవడమే కాకుండా ఖజానాలో ఉన్న కోట్ల రూపాయల నిధులను కూడా ఆమె చేత పై స్థాయి అధికారి సంతకాలు ఫోర్జరీ చేయించి దోచుకున్నట్లు తెలిసింది.. ప్రేమే కాదు పెళ్లి కూడా నీతోనే అన్నా ప్రభుత్వ విప్పు కామ వాంఛ కోరిక తీరగానే కాలుతో తన్నినట్లు కూడా తెలుస్తుంది.. పెళ్లి చేసుకుంటా నన్న నమ్మకంతో ప్రభుత్వ ప్రజాధనాన్ని దోచిపెట్టి తన శీలాన్ని కూడా దాసోహం గా పెట్టిన ఆ ఉద్యోగి కి, పెట్టుకున్నాడు.. కట్టుకున్నోడు.. పోయాడన్న చందంగా, ఆ మహిళ పరిస్థితి ఏర్పడి నేడు అనేక అపనిందల మూట నెత్తిన పెట్టుకొని అబాస పాలై వీధిన పడిన పరిస్థితులు ఏర్పడ్డాయి.. మహిళలకు ఇలాంటి అన్యాయాలు జరిగిన అపనిందలపాలేనా వారిని హక్కును చేర్చుకొని అన్యాయాలకు గురి కాకుండా న్యాయం బాటలో నడిపించి. సహాయం చేసిన న్యాయం చేసే ఏపీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేడు రైల్వేకోడూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు మహిళల పట్ల వ్యవహరిస్తున్న తీరు, వ్యవహార శైలి, మహిళకు చేసిన అన్యాయం... అపనిందలకు ఏమాత్రం న్యాయం చేసి ఆ శాసనసభ్యుడు పట్ల ఎలాంటి నిర్ణయం తీసుకొని ఏ శిక్ష విధిస్తాడో ఆయన క్రమశిక్షణ పట్ల రాష్ట్ర మహిళలు, నియోజకవర్గ ప్రజలే కాదు ఈ వార్త రోజు రోజుకు దావణముల యాపిస్తున్న స్టేటస్, వాట్సప్, ఫేస్బుక్లో కొన్ని పత్రికల్లోనూ సంచలనం రేపుతున్న ప్రచారాల, కనిపిస్తున్న ఫోటోలు పట్ల ఏమాత్రం ప్రభుత్వం ఆ సభ్యునిపై చర్యలు తీసుకుంటుందా అన్న యోచనతో రాష్ట్రంలో ప్రజలు మహిళలు ఎదురుచూస్తున్నారు.. దీనిని ఆ పార్టీ అధినేతలు కుటుంబ సభ్యుడని కప్పిపుచ్చుకుంటారో, ప్రజలు ఎన్నుకున్న పాలకుడే తల్లి పాలు తాగి తల్లి రొమ్మే గుద్దాడన్న నెపముతో సభ్యత చేసి ఆయనపై పార్టీ పరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారో అంటూ నియోజకవర్గ ప్రజలు, జనసేన కార్యకర్తలు, జనసేన అభిమానులు ఆ పార్టీ పెద్ద విజ్ఞతకే వదిలి ఎదురుచూస్తున్నారు అంటూ చెప్పుకొస్తున్నారు.. లేక కలుపు మొక్కలని పార్టీలో ఉండకూడదని వేరు పారేస్తారో ఉప ముఖ్యమంత్రి బాధ్యత కే వదిలేస్తున్నట్లు ప్రజలు అనుకుంటున్నారు...

## బ్లోఅవుట్ ప్రమాదం.. సీఎం చంద్రబాబు సమీక్ష

మొదటి పేజీ తరువాయి



అమరావతి: బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇరుసుమండలో జరిగిన బ్లోఅవుట్ ప్రమాదంపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఆ ప్రాంతంలో ప్రస్తుత పరిస్థితులను ఉన్నతాధికారులు ఆయనకు వివరించారు. గ్యాస్ లీకేజీని అరికట్టేందుకు, ప్రజల రక్షణకు వివిధ విభాగాలు తీసుకుంటున్న చర్యలను హోంమంత్రి అనిత, సీఎస్ విజయానంద్, ఇతర అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతారని.. వారికి ఎప్పటికప్పుడు వాస్తవ పరిస్థితి వివరించి అండగా నిలవాలని సీఎం చంద్రబాబు సూచించారు. సమస్య పూర్తిగా తీరే వరకు ఇళ్లు, ఊళ్లు వదిలిన వారు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉందన్నారు. మంటల కారణంగా కొబ్బరి చెట్లు కాలిపోయిన వారికి పరిహారం అందించాలని ఆదేశించారు.మంటలను అరికట్టేందుకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవసరమైన ఏజెన్సీల సాయాన్ని తీసుకోవాలని సూచించారు. అక్కడ సాధారణ పరిస్థితి నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం పరంగా పూర్తి సహకారం అందించాలని చెప్పారు. భవిష్యత్తులో ఈ తరహా ఘటనలు జరగకుండా ఓఎన్జీసీ సహా ఇతర భాగస్వామ్య సంస్థలతో త్వరలో సమావేశం నిర్వహించాలని చంద్రబాబు ఆదేశించారు.

## ఇరుసుమండలో అదుపులోకి రాని బ్లోఅవుట్..

మొదటి పేజీ తరువాయి

నర్సాపురం ఓఎన్జీసీ టీమ్స్ రంగంలోకి దిగి.. బావిలో నుంచి ఒత్తిడి తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నారు. నిన్నటితో పోలిస్తే కాస్త తీవ్రత తగ్గిందని, ఘటనా స్థలిలో ఫైర్ ఫైటింగ్ చేస్తున్నామని ఓఎన్జీసీ అధికారులు చెబుతున్నారు. మరో వైపు దిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం.. బ్లో అవుట్ ప్రదేశానికి చేరుకుని మంటలు అదుపు చేసేందుకు ప్రయత్నిస్తోంది. కూలెంట్ ద్రవం ఉపయోగించి మంటలు అదుపుచేసే యోచనలో ఉన్నట్టు చెప్పారు. వెల్ క్యాపింగ్‌కు ఇంకా పరిస్థితులు అనుకూలించడంలేదు. పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చాక.. ఘటన ఎలా జరిగింది? ఎవరు బాధ్యులు అనే అంశంపై చర్చించి చర్యలుంటాయని నేతలు చెబుతున్నారు.

## రాయలసీమకు జగన్ చేసిందేంటి?:

మొదటి పేజీ తరువాయి

రాయలసీమపై నిజంగా జగన్‌కు ప్రేమ ఉంటే ప్రాజెక్టులపై ఎందుకు ఖర్చు చేయలేదు? వైకాపా ఐదేళ్ల పాలనలో ఇసుక మాఫియా రాజ్యమేలింది. గోరకల్లు రిజర్వాయర్ ప్రమాదంలో ఉందని.. మరమ్మతులకు నిధులు అడిగితే జగన్ పట్టించుకోలేదు. అధికారులు మొరపెట్టుకున్నా రూపాయి కూడా ఇవ్వలేదు. ఆఖరికి పులివెందులకు నీళ్లు వెళ్లాలన్నా గోరకల్లులో ఉంటేనే వస్తాయి. దీనికి పైసా ఖర్చు చేయని ఆయన.. మా ప్రభుత్వంపై విమర్శలు చేస్తారా? రాయలసీమ బిడ్డలపై ప్రేమ ఉంటే.. ప్రాజెక్టు కొట్టుకుపోతే పట్టించుకోరా? కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రాజెక్టులు పరుగులు పెడుతున్నాయి. అవుకు రిజర్వాయర్‌కు మరమ్మతులు చేస్తున్నాం” అని మంత్రి నిమ్మల తెలిపారు.

## పేమెంట్ కోటాలో రేవంత్‌కు సీఎం పదవి: కేటీఆర్



జనగామ టౌన్: కాంగ్రెస్‌లో అనేక మంది సీనియర్లను కాదని పేమెంట్ కోటాలో రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఆరోపించారు. జనగామ జిల్లా కేంద్రంలో మంగళవారం నూతనంగా గెలిచిన బీఆర్ఎస్‌కు చెందిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. “ఏ వాగు, ఏ వంక ఎక్కడ ఉందో సీఎంకు తెలియదు. దేవాదుల.. గోదావరి కిందనే ఉందా? అని అడగటం ఆయన అజ్ఞానాన్ని తెలియజేస్తుంది. అలాంటి వ్యక్తి శాసనసభలో నీళ్ల గురించి.. కేసీఆర్‌కు చెబుతారట.. ఇంతకంటే హాస్యాస్పదం మరొకటి ఉండదు. కేసీఆర్‌ను ఉరి తీయాలని రేవంత్‌రెడ్డి అంటున్నారు.. దశాబ్దాలుగా ఆంధ్ర పాలకుల ఆధిపత్యం కింద నలిగిపోతున్న తెలంగాణను స్వరాష్ట్రం సాధించినందుకు చంద్రశేఖర్ రావును ఉరి తీస్తారా? నేను మా నాన్న పేరు చెప్పుకొంటానని సీఎం ప్రచారం చేస్తున్నారు.. బరాబర్ చెబుతా.. తెలంగాణ తెచ్చిన వ్యక్తి మా నాన్న. ఆ విషయంలో మీకొచ్చిన సమస్యేంటీ? చరిత్రలో కిరణ్‌కుమార్‌రెడ్డి అనే ముఖ్యమంత్రిని మరిచిపోయినట్లు రేవంత్‌రెడ్డికి ఆ గతి పడుతుంది’ అని విమర్శించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, నన్నపునేని నరేందర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకుల సహకారంతో నేరాల నియంత్రణ.

**జిల్లా ఎస్పీ శబరీష్. .**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 6






మహబూబాబాద్ జిల్లా లో
సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు, ఎటిఎం భద్రత, బ్యాంకు సెక్యూరిటీ మరియు కస్టమర్లకు అవగాహన అంశాలపై మహబూబాబాద్ జిల్లా ఎస్పీ బ్యాంకు మేనేజర్లు మరియు బ్యాంకు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఇటీవలి కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, ఫేక్ కాల్స్, ఫిషింగ్ లింక్స్, క్యూఆర్ కోడ్ మోసాలు, ఆన్‌లైన్ లోన్ మరియు తక్షణ రుణాల (ఇన్‌స్టంట్ లోన్స్) పేరుతో జరుగుతున్న ఆర్థిక మోసాల నేపథ్యంలో బ్యాంకు ఉద్యోగులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ సూచించారు. ముఖ్యంగా బ్యాంకు ఉద్యోగులపై నిఘా (సర్వైలెన్స్), సున్నితమైన లావాదేవీల పర్యవేక్షణ మరింత కఠినంగా ఉండాలని తెలిపారు.

ఈ సమావేశంలో సైబర్ నేరాలకు సంబంధించి సైబర్ ప్రొఫైల్స్ తయారీ, పునరావృతంగా నేరాలకు పాల్పడుతున్న వ్యక్తులపై ప్రత్యేక నిఘా, బ్యాంకులుఉపోలీస్ శాఖ మధ్య సమన్వయంతో సమాచారం పంచుకోవడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. అనుమానాస్పద లావాదేవీలు గుర్తించిన వెంటనే సంబంధిత ఖాతాలను తాత్కాలికంగా ఫ్రీజ్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని బ్యాంకు అధికారులకు సూచించారు.

ఎటిఎం సెంటర్ల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎటిఎం వద్ద సరిపడా లైటింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని, సీసీటీవీ కెమెరాలు సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా తరచుగా తనిఖీ చేయాలని ఆదేశించారు. అలాగే డోర్ లాకింగ్ సిస్టమ్, ఫైళ్ల భద్రత, బ్యాంకు లోపలి సెక్యూరిటీ వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని సూచించారు.

బ్యాంకుల్లో పనిచేసే సెక్యూరిటీ గార్డులు, సిబ్బందికి భద్రతా విధానాలపై ( ఎస్ఓపిఎస్ ) స్పష్టమైన అవగాహన కల్పించాలని, విధుల్లో అప్రమత్తత తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. బ్యాంకు పని వేళల్లోను, ఆఫీస్ ముగిసిన అనంతరం కూడా సెక్యూరిటీపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

కస్టమర్లు తమ ఏటిఎం పిన్, ఓటీపీ, సివివి, బ్యాంకు ఖాతా వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ తెలియజేయకూడదని బ్యాంకులు తరచుగా అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

సైబర్ మోసాలకు గురైన బాధితులు ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నెంబర్ లేదా ఏఎవతీఏతీఅఎవ.స్త్రశీజ.అఅ ద్వారా ఫిర్యాదు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రజల ఆర్థిక భద్రత కోసం పోలీస్ శాఖ మరియు బ్యాంకులు సమన్వయంతో పనిచేయాలని, ఇలాంటి సమీక్ష సమావేశాలు భవిష్యత్తులో కూడా నిరంతరం నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఎస్పీ అడ్మిన్ గంద్రతి మోహన్, టౌన్ డిఎస్పీ తిరుపతిరావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ నరేందర్, రూరల్ సీఐ సరవైయ్య, బయ్యారం సీఐ రవికుమార్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# జనని మహిళ సమైక్య నియోజకవర్గస్థాయి ముగ్గుల పోటీలకు ఎంపిక

ఎల్కతుర్తి జనవరి 06 (జనసముద్రం)






ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన జనని మహిళ సమైక్య గ్రూప్ సభ్యులు నియోజక వర్గస్థాయిలో జరగబోయే ముగ్గుల పోటీలకు ఎంపిక గా నిలిచింది. గత కొన్ని సంవత్సరాలుగా మహిళా సమైక్య కార్యక్రమాల్లో ఈ గ్రూప్ సభ్యులు తమ ప్రతిభను మరోసారి చాటుకునే అవకాశాన్ని దక్కించుకున్నారు.

మండలస్థాయిలో వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో జనని మహిళ సమైక్య గ్రూప్ సభ్యులు సంప్రదాయ విలువలు ప్రతిబింబించే ఆకర్షణీయ ముగ్గులు వేసి న్యాయనిర్ణేతల ప్రశంసలు అందుకున్నారు. ముఖ్యంగా తెలుగు సంస్కృతి వ్యవసాయము మహిళా సాధికారత, గ్రామీణ జీవన విధానాన్ని ప్రతిబింబించే ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి. అలాగే మహిళల ఐక్యత క్రమశిక్షణ సమన్వయంతో కూడిన పని తీరు ఈ గ్రూప్‌కు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింది. ఈ గ్రూప్‌ను నియోజకవర్గ స్థాయి పోటీలకు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా జనని మహిళ వివో మహమ్మద్ అమీనా మాట్లాడుతూ మకు వచ్చిన ఈ అవకాశం మహిళల ప్రతిభకు గుర్తింపుగా భావిస్తూ నియోజకవర్గ స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి గ్రామానికి మంచి పేరు తీసుకువస్తామని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రసాద్ రావు ఎంపీడీవో విజయ్ కుమార్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకేనే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ మాజీ అధ్యక్షులు హింగే శ్రీకాంత్ ఇంగే హేమలత, బుసారి లావణ్య నాంపల్లి శైలజ,రాణి మహిళా సంఘాల ప్రతినిధులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి శక్తి చాటి చెప్పాలి...

**-హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలో కాషాయ జెండా ఎగురవేయాలి..**

**-బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా జనవరి 06



త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి శక్తి చాటి చెప్పాలని , హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలను కైవసం చేసుకుని కాషాయ జెండా ఎగరవేయడానికి బిజెపి శ్రేణులంతా తగిన కృషి చేయాలని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం రోజున హుజురాబాద్, జమ్మికుంట బిజెపి ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి గంగాడి కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .మున్సిపాలిటీ ఎన్నికల కోసం చేపట్టాల్సిన కార్యచరణ పై , అనుసరించాల్సిన విధానాలపై పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేసి మాట్లాడారు. గత బి ఆర్ ఎస్, నేటి కాంగ్రెస్ సర్కార్ లు మున్సిపాలిటీల అభివృద్ధిపై తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరించాయన్నారు. రోజురోజుకి మున్సిపాలిటీల పరిధి విస్తరిస్తున్న సరైన మౌలిక కల్పించలేని పరిస్థితులలో దుర్భర స్థితిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లయిన మున్సిపాలిటీల అభివృద్ధి కోసం చేసిందేమీ లేదని, ఇప్పటివరకు ఒక్క రూపాయి అభివృద్ధి పనులు చేపట్టిన దాఖలాలు లేవని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. నాడు కాంగ్రెస్ అధికారంలోకి రావడం కోసం అడ్డగోలు హామీలు ఇచ్చిందని, నేడు కూడా అడ్డదారుల్లో అధికారం పొందడానికి అనేక ప్రయత్నాలు మొదలుపెట్టిందన్నారు. పట్టణ ఓటర్లు కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధి కోసం కేంద్రంలోని మోదీ సర్కార్ ఎంతో కృషి చేస్తుందన్నారు. జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను ఆశీర్వదించి అవకాశం కల్పిస్తే కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సహాయ సహకారాలతో హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలను అభివృద్ధి పథంలోకి తీసుకురావడానికి,పట్టణ ముఖచిత్రాన్ని మార్చడానికి తగిన కృషి చేస్తామన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే ఏమీ చేయలేనప్పుడు, నేడు అధికారంలో లేనప్పుడు ఏం చేస్తుందని ఆయన ప్రశ్నించారు. బి ఆర్ ఎస్ కుఓటు వేయడం దండగ అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ హుజురాబాద్ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు తుర్పాటి రాజు, కొలగాని రాజు కమలాపూర్,ఇల్లంతకుంట, సైదాపూర్ మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్ రమణారెడ్డి దేంచనాల శ్రీనివాస్ హుజురాబాద్ మండల ప్రధాన కార్యదర్శి మోడపు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన ::

**-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 6



మహబూబాబాద్ జిల్లా
ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) సన్నాహక ప్రక్రియను ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో పక్కాగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్పష్టం చేశారు.

తుది ఓటరు జాబితాను పక్కాగా రూపొందించాలన్నారు.

జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ఓటరు జాబితాపై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో మంగళవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం నియమ, నిబంధనలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, ఒక్కో పోలింగ్ కేంద్రం వారీగా బీఎల్ఓలతో మ్యాపింగ్ ను పక్కాగా జరిపించాలని, అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా పూర్తి వివరాల పరిశీలన జరపాలని ఆదేశించారు. ఓటరు జాబితా రూపకల్పనలో ఎలాంటి తప్పిదాలు ఉండకూడదని, ఒత్తిళ్ళు, ప్రలోభాలకు లొంగకుండా పూర్తి పారదర్శకంగా జాబితా ఉండాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జాబితాలో బోగస్ ఓటర్లు ఉండరాదన్నారు. కొత్తగా విలీనం అయిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని తెలిపారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవిన్యూ కె. అనిల్ కుమార్, డిపిఓ హరి ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సిపిఓ శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి మారినేని వెంకన్న, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సురేష్ నాయుడు, అజయ్, శ్యామ్, రాజమౌళి, బొమ్మ వెంకటేశ్వర్లు, ఫరీద్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం సాధన కమిటీ (ఆర్ టి ఐ)ల నియామకం

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా జనవరి 06



హుజురాబాద్ లో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో హుజురాబాద్ మండలం జూపాక గ్రామ అధ్యక్షులు గా ఇల్లందుల రాజు , మరియు సైదాపూర్ మండల గొడిశాల గ్రామ అధ్యక్షులుగా అలుపుల రాజ్ కుమారు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ నియామకం పట్ల వారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం హుజూరాబాద్ లో సైదాపూర్ లో బలోపేతం చేయడానికి మా శాయశక్తుల కృషి చేస్తామని వారు తెలిపారు .తమ నియామకాలకు మద్దతిచ్చిన హుజూరాబాద్ మండల అధ్యక్షుడు పల్లె సతీష్ గౌడ్,రంగాపూర్ గ్రామ మాజీ అధ్యక్షుడు బండ నరేందర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..

# హుజురాబాద్, సిర్సపల్లి డంపింగ్ యార్డ్ సమస్యపై శాసనమండలిలో మాట్లాడిన ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా జనవరి 06



హుజూరాబాద్ నియోజకవర్గంలో హుజురాబాద్ పట్టణాన్ని ఆనుకుని ఉన్న సిర్సపల్లి గ్రామంలో నిర్మించ తలపెట్టిన డంపింగ్ యార్డ్ సమస్యపై మంగళవారం శాసనమండలిలో ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....డంపింగ్ యార్డులో "వ్యర్థాలను కాల్చడం వల్ల గాలిలోకి విడుదలయ్యే కాడ్మియం, క్రోమియం వంటి రసాయనాల వల్ల పెద్దలతో పాటు చిన్న పిల్లలు ప్రమాదకరమైన రోగాల బారినపడే అవకాశం ఉందన్నారు.

సిర్సపల్లిలో డంపింగ్ యార్డ్ తో చుట్టుపక్కల గ్రామాలు కూడా కాలుష్యానికి గురై, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురై అవకాశం ఉంది. భూగర్భ జలాలు తగ్గి... కాలుష్యం పెరుగుతుంది, పంట పొలాల విలువ పడిపోయి రైతులు తీవ్రంగా నష్ట పోతారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఈ ప్రతిపాదన ఎలా చేశారో తెలియదు,అక్కడి ప్రజలు, రైతులు, తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు,

# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

జన సముద్రం న్యూస్ కోరుట్ల నియోజకవర్గం జనవరి 6 మెట్ పల్లి:-



టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ఆదేశాల మేరకు పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటూ ప్రజల సంక్షమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ నాయకులు అన్నారు ఈ మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి కి సంబంధించిన 8 లక్షల 30వేల గల చెక్కులను వారి నివాసంలో లబ్ధిదారులకు అందజేశారు ప్రజాభివృద్ధి సంక్షమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నదని ముఖ్యమంత్రి సహాయనిధితో ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి సీఎం సహాయనిధి ద్వారా అందజేయడం జరుగుతుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, తెలంగాణ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ సేల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,మెట్టుపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా,పాతధాంరాజ్ పల్లి ఉప సర్పంచ్ ఇప్పపల్లి గణేశ్, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందె మారుతి,జిల్లా కిసాన్ సేల్ ఉప అధ్యక్షులు దామెర రాజశేఖర్ రెడ్డి,ఎండి జాఫర్,బైండ్ల శ్రీకాంత్,మొగిలి రాజేందర్,రాకేష్ సీఎం సహాయనిధి లబ్ధిదారులు మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం:

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 6



మహబూబబాద్ జిల్లా లో
దేశమాంతటా నిర్వహిస్తున్నటువంటి cబాల్య వివాహ రహిత భారత దేశంc- 100 రోజుల విస్తృత ప్రచార కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారు మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని తెలంగాణ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి. రాజకృష్ణ మాట్లాడుతూ.. బాల్య వివాహాల దుష్పరిణామాలు , బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 ప్రకారం అమ్మాయికి 18 ఏళ్లు, అబ్బాయికి 21 ఏళ్లలోపు వారికి వివాహం చేయడం నేరమని వివరించారు., బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలసిన వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098కు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం బాల కార్మికుల నిర్మూలన మరియు నిషేధ చట్టం, పోకసో చట్టాల గురించి వివరించారు. ఇతర న్యాయ పరమైన సలహాలు, సహాయం కొరకు నల్సా టోల్‌ఫ్రీ నంబర్ 15100, ఫిర్యాదులు చేయవచ్చని సూచించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ బాల్య వివాహాలు, అక్రమ రవాణా ఫోక్సో తదితరాలపై రూపొందించిన లఘు చిత్రాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సయ్య, హాస్టల్ వార్డెన్ పద్మ పాల్గొన్నారు.

## మధిర క్యాంప్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలువురి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మ, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జనవరి 06,



తెలంగాణ డిప్యూటీ సీఎం శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి చొరవతో కళ్యణ లక్ష్మ, షాది ముబారక్ చెక్కులను లబ్ది దారులకు అందచేసారు..115 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష చెక్కులు, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు...ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంసెట్టి కిషోర్, మధిర డిప్యూటీ తహశీల్దార్,ఆయా గ్రామ సర్పంచ్ లు, మార్కెట్ & ఆత్మ కమిటీ డైరెక్టర్లు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘ నాయకులు క్లస్టర్ ఇంచార్జిలు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరు నాయకులు పాల్గొన్నారు...

# బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలకు ఆర్భాటం ఎక్కువ అభివృద్ధి తక్కువ..ప్రణవ్

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ జనవరి06



పట్టణాల్లో పేరుకుపోయిన సమస్యలకు ప్రధాన కారణం బీఆర్ఎస్,బీజేపీ పార్టీలేనని ఆర్భాటం తప్ప అభివృద్ధికి నిధులు కేటాయించలేదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు కర్రు కాల్చి వాత పెట్టాలని,మొన్నటి అసెంబ్లీ సాక్షిగా కనీసం సభా మర్యాదలు పాటించని కౌశిక్ రెడ్డి ఇక్కడ వారి అభ్యర్థులు మున్సిపాలిటీల్లో ఏం పాటిస్తారని ప్రశ్నించారు?2 ఎంపీలు,ఎమ్మెల్యే కలిసికట్టుగా చీకటి ఒప్పందంలో పనిచేసినా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కొనసాగించిన విజయదుందుభినే మున్సిపాలిటీలో కొనసాగుతుందని,వార్డుల అభివృద్ధితో పాటు రెండు మున్సిపాలిటీల అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షమ పథకాలు,ప్రభుత్వం కేటాయించిన నిధులు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని నాయకులను,కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్,జమ్మికుంట పట్టణ అధ్యక్షులు,సీనియర్ నాయకులు,మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల అధ్యక్షులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యమకారుల పక్షపాతి ఎమ్మెల్యే మురళి నాయక్

- ఉద్యమకారులకిచ్చిన హామీలకై
- అసెంబ్లీ సాక్షిగా గళమెత్తిన ఎమ్మెల్యే
- ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన ఉద్యమకారులు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 6**

మహబూబాబాద్ పట్టణ పరిధిలో అమరవీరుల స్థూపం.

అసెంబ్లీ సాక్షిగా ఉద్యమకారులకిచ్చిన హామీలను గుర్తు చేసిన ఎమ్మెల్యే మురళీ నాయక్ కు ఉద్యమకారులు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారంనాడు మానుకోటలోని అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించిన అనంతరం ఉద్యమకారుడు శంతన్ రామరాజు మాట్లాడుతూ గత పదేళ్ళుగా ఉద్యమకారులకు తీవ్ర అన్యాయం జరిగిందని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉద్యమకారులకు న్యాయం చేస్తామని మ్యానిఫెస్టోలో పెట్టారన్నారు. ఇదే విషయాన్ని మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య



మురళి నాయక్ అసెంబ్లీ సాక్షిగా గళమెత్తి గుర్తు చెయ్యడం పట్ల హర్షం వెలిబుచ్చారు. మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన మానుకోట ఎందరో ఉద్యమకారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఎమ్మెల్యే పేర్కొనడం సంతోషం కలిగించిందని అన్నారు. అదేవిధంగా ఉద్యమకారులకిస్తామన్న రొందొండల యాభై గజాల ఇంటి స్థలాన్ని కేటాయించాలన్న ఎమ్మెల్యే మురళి నాయక్ వ్యాఖ్యలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామన్నారు. ఏదేమైనా ఈ ప్రాంతంలో లాఠీలకు తూటాలకు వెరవకుండా ఉద్యమించిన ఉద్యమకారుల సంక్షమం కోసం అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యేకు తెలంగాణ సబ్బండ వర్గాలు రుణపడి ఉంటాయన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఉద్యమకారులకు మిగిలింది చీదరింపులు ఛీత్కారాలే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకే ఉద్యమకారుల ఆత్మగౌరవానికి నాంది పలికిందని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారు ఆర్ధికంగా, మానసికంగా, శారీరకంగా కృంగి కృశించి ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తున్నారని అన్నాడు. తొలిదశ, మలిదశ ఉద్యమంలో పాల్గొన్న గుంజె హన్మంతు లాంటి ఉద్యమకారులు ప్రభుత్వ సహాయం అందకుండానే అసువులు బాశారని ఆవేదన వెలిబుచ్చారు. ముందుగా ఉద్యమకారులను గుర్తించడానికి అత్యున్నత స్థాయి కమిటీ వెయ్యాలని ప్రభుత్వాన్ని కోరారు. తద్వారా ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలుకు మార్గం సుగమం అవుతుందని అన్నారు. మహబూబాబాద్ ఎమ్మెల్యేగా అన్ని వర్గాల ప్రజల క్షమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మురళి నాయక్ పేదల పక్షపాతి అని అభివర్ణించారు.

ఇంకా ఈ కార్యక్రమంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారులు కమ్మగాని కృష్ణమూర్తి, గంగాదరి బాలరాజు, కరాటే ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర విద్యుత్ సంస్థ ఆధ్వర్యంలో ధర్మన్న కాలనీలో ప్రజా బాట కార్యక్రమం

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 6**

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 25 వ వార్డు ధర్మన్న కాలనీలో నేడు ఉత్తర విద్యుత్ సంస్థ ఆధ్వర్యంలో ప్రజాపాట కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ఎస్సీ ఈ విజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొనలాగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి పాల్గొని వివిధ సమస్యలను విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువచ్చాడు ముఖ్యంగా విరిగిన స్తంభాలకు బదులుగా కొత్త స్తంభాలు వేయాలని ఎక్స్ టెన్షన్ పోల్స్ మిడిల్ పోల్స్ వేయాలని ముఖ్యంగా కొంతమందికి జీరో బిల్లు రావడంలేదని స్థానిక మున్సిపాలిటీ మరియు విద్యుత్ అధికారుల వద్దకు వెళ్లి పలుసార్లు దృష్టికి తీసుకువచ్చిన పట్టించుకోవడం లేదన్నారు వెంటనే ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని కోరారు ఈ సందర్భంగా 25వ వార్డు పరిధిలోని ధర్మన్న కాలనీలో నెలకొన్న విద్యుత్ సమస్యలు తోపాటు పట్టణంలో ఉన్న 1 నుండి 36



వార్డుల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరగా

స్పందించిన ఎస్సీ ఈ మాట్లాడుతూ చెప్పిన విషయాలన్నీ పరిష్కరించడానికి ప్రజా బాట కార్యక్రమం నిర్వహించామని మహబూబాబాద్ పట్టణంలో వివిధ వార్డుల్లో ఉన్న విద్యుత్ సమస్యలన్నీ పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఈ హరీష్ లైన్ ఇన్స్పెక్టర్ దశరథం ఖదీర్ లైన్మెన్ లు శ్రీనివాస్ రమణ జేఎల్ఎం లు కిషన్ కుమార్ అరుణ్ విజయ్ సతీష్ గంగరాజు మరియు మంద శంకర్ తండా శ్రీనాథ్ ఎండి రఫీ ధర్మన్న కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# రహదారి భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలి ,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ,(ఐఏఎస్),

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 6, 2026:**

రహదారి భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి మండలంలో గల టోల్ ప్లాజా వద్ద 37వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు - 2026 పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో బెల్లంపల్లి ఎ.సి.పి. రవికుమార్, జాతీయ రహదారుల సంస్థ జి.ఎం.(టి) ఌ పి.డి. కె.ఎన్. అజయ్ మణికుమార్ లతో కలిసి వాహనదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రహదారి భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని, సురక్షతంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా యువత మరణానికి గురవుతున్నారని, ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం ప్రమాదాలకు ప్రధాన కారణంగా తెలుస్తుందని



తెలిపారు. వాహనాన్ని వేగంగా నడపడం, పరిమితికి మించి లోడ్ తో ప్రయాణించడం కారణంగా వాహనాలు అదుపు తప్పుతాయని, అందువలన ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ లేకుండా ప్రయాణించడం, జాతీయ రహదారిపై వాహనాలను నిలుపుదల చేయడం, పశువులను రహదారిపైకి వదలడం చేయవద్దని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, తద్వారా ప్రమాదాలను నియంత్రించవచ్చని తెలిపారు. జాతీయ రహదారుల సిబ్బంది రహదారి నియమ, నిబంధనలను పాటించేలా వాహనదారులకు అవగాహన కల్పించాలని, రహదారులపై పని చేసే సిబ్బంది



సైతం పని చేసే సమయంలో సేఫ్టీ కిట్స్ ధరించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ సరైన కండిషన్ లో ఉన్న వాహనాన్ని మాత్రమే ఉపయోగించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, డ్రైవింగ్ చేస్తూ మొబైల్ లో మాట్లాడవద్దని, ట్రాఫిక్ భద్రత నియమాలను పాటించాలని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు విస్తృత స్థాయిలో తనిఖీలు చేపడుతున్నామని, రహదారులపై వేగ నియంత్రణ కొరకు చర్యలు తీసుకోవడంతో పాటు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి వాహనదారులకు తెలిసే విధంగా సూచికలు ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోతుల సమస్యకై వినూత్న ఆలోచన,

## గంగిపల్లి గ్రామంలో ఎలుగుబంటి వేషంతో సంచారం,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 6:**

జైపూర్ మండలంలోని గంగిపల్లిలో కోతుల బెడదను తప్పించేందుకు కొత్తగా ఎన్నికైన ఉపఅబశ్రీశ్రీ సర్పంచ్ వినూత్న ఆలోచన చేశాడు. మంగళవారం ఎలుగుబంటి వేషం దుస్తులను పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణకు అందించాడు. పంచాయతీ సిబ్బంది లోని మల్టీపర్పస్ కార్మికుడు సుందిళ్ల ప్రవీణ్ కుమార్ ఎలుగుబంటి వేషధారణ దుస్తులను ధరించి గ్రామమంతా తిరుగుతూ కోతులను బెదిరిస్తూ ఊరు నుండి బయటికి తరిమికొట్టాడని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్



లక్ష్మనారాయణ మాట్లాడుతూ గ్రామంలో కోతుల బెడదతో ఇబ్బందులు పడుతున్నారని, కోతుల బెడదను తప్పించేందుకు ఎలుగుబంటి వేషం దుస్తులు అందించినందుకు ఉప సర్పంచ్ అంజిరెడ్డిని గ్రామస్తులతో కలిసి అభినందించారు. ఆ వేషం చూసి కోతులు పారిపోవడం పై గ్రామస్తులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి ఎలుగుబంటి దుస్తులను మరో రెండు మూడు తెప్పించి కోతులు రాకుండా చేయడానికి చర్యలు చేపట్టాలని కొత్త పాలకవర్గాన్ని కోరారు.

# గొర్రెల మందపై కుక్కల దాడి, దాడిలో మృతి చెందిన6 గొర్రెలు పిల్లలు,





## తీవ్రంగా గాయపడిన నాలుగు గొర్రె పిల్లలు,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 6:**

భీమారం గ్రామంలో కుక్కలు సంచారంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు , భీమారం గ్రామానికి చెందిన బర్ల చంద్రయ్య గొర్రెల మందపై కుక్కలు దాడి చేయడంతో6 గొర్రె మృత్యువాత పడడంతోపాటు, నాలుగు గొర్రె పిల్లలకు తీవ్ర గాయాలైనట్టు సుమారుగా 50వేల వరకు నష్టం జరిగినట్టు ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు వేడుకున్నాడు, కుక్కల దాడిలో గాయపడిన గొర్రె పిల్లలకు భీమారం పశు వైద్యాధికారి రాకేష్ శర్మ వైద్యం అందించారు, కుక్కల దాడిలో గొర్రెలు మృతి చెందడంతో 13వ వార్డు మెంబర్ కోట రవి, బాధిత కుటుంబాన్ని పరామర్శించి కుక్కల బెడదకై భీమారం, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటామని అన్నారు

# అమ్మకు అక్షరమాల ద్వారా వయోజన విద్యాభివృద్ధి ,

- డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 6, 2026:**

ప్రభుత్వం చేపట్టిన అమ్మకు అక్షరమాల కార్యక్రమం ద్వారా వయోజన విద్య అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ అన్నారు. మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలం గుడిరేవు గ్రామంలో గల ఉల్లాస్ అక్షరాస్యత కేంద్రాలను మంచిర్యాల జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, మండల ప్రత్యేక అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా సంక్షమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ మహమ్మద్ వి ఆలీ, మాట్లాడుతూ అక్షరాలు దిద్ది చదువు నేర్చుకోవడానికి వయసుతో సంబంధం లేదని, 15 నుండి 60 సంవత్సరాల లోపు



వారందరూ చదువుకోవాలని, అప్పుడే సమాజంలో గౌరవ స్థానం లభిస్తుందని అన్నారు.

మంచిర్యా జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, మాట్లాడుతూ ఉల్లాస్ అక్షరాస్యత కేంద్రాలకు నిరక్షరాస్యులు ప్రతి ఒక్కరు రావడమే కాకుండా చదువు నేర్చుకుని 100 రోజుల్లో అక్షరాస్యులుగా తయారు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు మంచిర్యాల జిల్లా అధికార



యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం ఉల్లాస్ అక్షరాస్యత కేంద్రంలో చదువు నేర్చుకుంటున్న మహిళలు తమ అభిప్రాయాలను అధికారులకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సమన్వయకర్త, ప్రధానోపాధ్యాయుడు బుచ్చన్న, జిల్లా విద్య క్వాలిటీ ఎడ్యుకేషన్ అధికారి సత్యనారాయణమూర్తి, ఎం ఆర్ పి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

# అమన్ గల్ మున్సిపాలిటీ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన ప్రజలు

**జన సముద్రం ప్రతినిధి శ్రీనివాస్.**

ఆమనగల్ మండల్ మున్సిపాలిటీ లోని 12వ వార్డు లో గల పలు సమస్యలు అండర్ డ్రైనేజ్, మిషన్ భగీరథ, పైప్ లైన్,నల్లాలు, సిసి రోడ్లు, వీధిలైట్లు పాత గోడల సమస్యలను పరిష్కరించాలంటూ మున్సిపల్ ఆఫీస్ ని ముట్టడించిన 12వ వార్డు కాల నివాసులు. ఈ కార్యక్రమంలో నాగిళ్ల జగన్, పల్లె నారాయణ పల్లె బాల కిష్టమ్మ.బక్కమ్మ. నాగిళ్ళ కృష్ణవేణి , పి పద్మ, పి లలిత , సునంద జి బాలమణి కే సంతోష, కే కవిత, ఎన్ భాగ్యమ్మ, పి కవిత, పల్లె శివ,ముజాహిద్, అలీమ్ హైమద్ తదితరులు పాల్గొన్నారు.



# గడ్డి వాము రైతులను పరమర్శించిన కండె హరిప్రసాద్.

**జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**

మేడిగడ్డ తండా శివారు వ్యవసాయ పొలంలో అగ్ని ప్రమాదం. ఆస్థి నష్టం మరియు రెండు గట్టి వామి దహనం పూర్తిగా కాలిపోయిన గడ్డి వామి సుమారు 60 వేల రూపాయలు ఆస్తి నష్టం విషయం తెలిసిన వెంటనే వెళ్లి పరామర్శించిన మాజీ జెడ్పిటిసి కండే హరిప్రసాద్. నేనావత్ సోంమ్లా, నేనావత్ మల్లయ్య నాయక్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చిన కండె హరి ప్రసాద్.



గ్రామస్తులు మరియు కుటుంబ సభ్యులు ముఖ్యం గా యువకుల సమిష్టి కృషి వలన కొంతవరకు అదుపులోకి వచ్చిన మంటలు అగ్నిమాపక సిబ్బంది వారి సమయస్ఫూర్తితో పూర్తిగా అదుపులోకి వచ్చిన మంటలో రెండు గడ్డివాములు పూర్తిగా కాలిపోవడం జరిగింది. ఏదేమైనా నష్టం భారీగానే జరిగింది కాబట్టి ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలనీ కోరుకుంటున్నాం.

ఈ కార్యక్రమంలో. మున్సిపాలిటీ.బిజెపి అధ్యక్షులు కర్నాటి విక్రమ్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నరసింహ,మాజీ కౌన్సిలర్ చెన్నకేశవులు,పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్ , రంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ నందు రాథోడ్. తదితరులు పాల్గోన్నారు

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం:

**మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 6**

మహబూబబాద్ జిల్లా లో దేశమాంతటా నిర్వహిస్తున్నటువంటి cబాల్య వివాహ రహిత భారత దేశంc- 100 రోజుల విస్తృత ప్రచార కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారు మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని తెలంగాణ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ వి. రాజకృష్ణ మాట్లాడుతూ.. బాల్య వివాహాల దుష్పరిణామాలు , బాల్య వివాహాల



నిషేధ చట్టం 2006 ప్రకారం అమ్మాయికి 18 ఏళు ,, అబ్బాయికి 21 ఏళ్లలోపు వారికి వివాహం చేయడం నేరమని వివరించారు., బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలసిన వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098కు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం బాల కార్మికుల నిర్మూలన మరియు నిషేధ చట్టం, పోకసో చట్టాల గురించి వివరించారు. ఇతర న్యాయ పరమైన సలహాలు, సహాయం కొరకు నల్సా టోల్‌ఫ్రీ నంబర్ 15100, ఫిర్యాదులు చేయవచ్చని సూచించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ బాల్య వివాహాలు, అక్రమ రవాణా ఫోక్సో తదితరాలపై రూపొందించిన లఘు చిత్రాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సయ్య, హాస్టల్ వార్డెన్ పద్మ పాల్గొన్నారు.

## జూనియర్ ఎన్టీఆర్ అభిమానసంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**జన సముద్రం న్యూస్ జనవరి 7 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అల్వాల రవి కుమార్**

హుజూర్‌నగర్ పట్టణంలో మంగళవారం జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం తెలంగాణ స్టేట్ వైడ్ అధ్యక్షులు వేముల నర్సయ్య అధ్వర్యంలో 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించి అభిమానులకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ నాయకులు కర్నె రామ్మోహన్ రెడ్డి, ఆవుల హరికృష్ణ, గొర్రె వీరబాబు, పర్వత వెంకన్న, శివ, వేణు, తారక్, శ్రీను, సందీప్, మహేష్, గోపి, హరికృష్ణ, పవన్, వంశీ, హరి తదితరులు పాల్గొన్నారు.



## అమెరికావెనిజులా మధ్య చోటుచేసుకుంటున్న తాజా పరిణామాలు అంతర్జాతీయ నేరానికి సమానమని టీఎన్‌టీయూసీ (టిఎన్టియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి తీవ్రంగా విమర్శించారు

**జనసముద్రం న్యూస్ జనవరి 7 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవి**

హుజూర్‌నగర్‌లోని మల్లన్న నగర్‌లో ఉపాధి హామీ కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మద్దురో మరియు ఆయన భార్య సిరియా యానూను బంధించి అరెస్ట్ చేయడానికి ప్రయత్నించడం ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేనని అన్నారు.వెనిజులాలోని భారీ చమురు నిల్వలను స్వాధీనం చేసుకునే ఉద్దేశంతోనే అమెరికా ఈ దాడి ప్రయత్నాలకు దిగిందని, ఇదే ట్రంప్ అసలు లక్ష్యమని ఆరోపించారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని ఎదిరించి స్వాతంత్ర్యం సాధించిన భారతదేశానికి నాయకత్వం వహిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, వెనిజులాలో జరుగుతున్న ఈ అన్యాయాన్ని తక్షణమే ఖండించాలని డిమాండ్ చేశారు. ఐక్యరాజ్యసమితి ఈ అంశంపై ప్రేక్షక పాత్రకే పరిమితమైందని, అమెరికా సామ్రాజ్యవాదాన్ని ప్రపంచ దేశాలు వ్యతిరేకిస్తున్నప్పటికీ, సరైన చర్యలు లేకపోవడం విచారకరమని పేర్కొన్నారు. ఈ దాడి ప్రయత్నాలను




టీఎన్‌టీయూసీ పూర్తిగా ఖండిస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

అదే సందర్భంలో ఉపాధి హామీ పథకంలో ప్రతిపాదిత మార్పులపై రోషపతి ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది మంది గ్రామీణ కూలీల జీవనాధారమైన ఈ పథకంతోనే పట్టణాలకు వలసలు తగ్గాయని, కొత్తగా ప్రవేశపెట్టిన జి రామ్ జి పథకం అమలైతే తిరిగి గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందువల్ల, పాత పద్ధతిలోని మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని, +ఉ=ఖుఎఉ+ పథకాన్ని సవరించాలని కోరారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ కార్మికుల హక్కుల పరిరక్షణకు అసెంబ్లీలో తీర్మానం చేయడం గర్వకారణమని కొనియాడారు. కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చే లేబర్ కోడ్లను కూడా రద్దు చేయాలని, పాత కార్మిక విధానాలనే తెలంగాణలో అమలు చేసేలా అసెంబ్లీలో మరో తీర్మానం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

ఈ సమావేశంలో ఉపాధి హామీ నాయకురాళ్లు ఎం. శారద, రజిత జానకి, తిరుపతమ్మ, నాగమణి, భవాని తదితరులు పాల్గొని కార్మికుల సమస్యలను వివరించారు. ఉపాధి హామీ పథకం కొనసాగింపుపై రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## గాలిపటాల తయారీలోచైనీస్ మాంజాఉపయోగిస్తే ఉక్కుపాదం తో అణచివేస్తాం ఎ ఎస్.స్పి విక్రాంత్ కుమార్ సింగ్

**జన సముద్రం న్యూస్ జనవరి 6 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

సంక్రాంతి పండుగ వేళ గాలిపటాల వాడకంలో నిషేధిత చైనీస్ మాంజా విక్రయాలు,వాడకంపై కఠిన చర్యలు తీసుకొనబడుతాయని భద్రాచలం ఎఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మంగళవారం ఒక ప్రకటనను విడుదల చేశారు.

పక్షుల స్వేచ్ఛకు, అమాయక ప్రజల, వాహనదారుల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తున్న ఈ ప్రమాదకరమైన మాంజాను ఎవరైనా రహస్యంగా విక్రయించినా,నిల్వ ఉంచినా ఉపేక్షంచే ప్రసక్తే లేదని అన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై



తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు....

తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా గుట్టుచప్పుడు కాకుండా నిషేధిత చైనీస్ మాంజా విక్రయిస్తున్నట్లు లేదా నిల్వ చేసినట్లు గమనిస్తే వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి గానీ, ఎఎస్పీ కార్యాలయ ఫోన్ నంబరు 8712682104ఌ కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

ఈ విషయంలో ప్రజలు సహకరించాలని భద్రాచలంఎఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ కోరారు.

## ముసాయిదా ఓటరు జాబితాలో పొరపాట్ల సవరణకు చర్యలు,

**మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 6, 2026:**

మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ముసాయిదా ఓటరు జాబితాలో పొరపాట్ల సవరణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, డిప్యూటీ ట్రైనింగ్ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి మున్సిపల్ కమిషనర్లు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాలపై ఏవైనా అభ్యంతరాలు, పొరపాట్లు ఉన్నట్లయితే మున్సిపల్ కమిషనర్ కు రాతపూర్వకంగా అందించినట్లయితే సవరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం మంచిర్యాల జిల్లాలోని



మున్సిపాలిటీ లు, మున్సిపల్ కార్పొరేషన్ లో మొత్తం 149 వార్డులకు గాను, 2 లక్షల 94 వేల 641 మంది ఓటర్లు ఉన్నారని, ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 264, లక్షట్టిపేట మున్సిపాలిటీలో 30, బెల్లంపల్లి మున్సిపాలిటీలో 68, చెన్నూరు మున్సిపాలిటీలో 36, క్యాతనపల్లి మున్సిపాలిటీలో 45 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, పోలింగ్ కేంద్రాల విషయంలో అభ్యంతరాలు ఉన్నట్లయితే వెంటనే తెలియజేయాలని తెలిపారు. డి లిమిటేషన్ ప్రక్రియలో నిర్ధారణ చేసిన హద్దుల ప్రకారమే ముసాయిదా ఓటరు జాబితా రూపొందించడం జరిగిందని, మార్పులు ఏమైనా ఉన్నట్లయితే సరి చేయడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలు పోలింగ్ కేంద్రాలకు తమ పార్టీల నుండి బూత్ స్థాయి ఏజెంట్లను ఏర్పాటు చేయాలని, తమ



పరిధిలో డబల్ ఓట్ల సంబంధిత సమాచారం ఈ ఆర్ ఓ లకి ఇవ్వాలని, డబల్ ఓట్లు ఉన్నట్లయితే ఎ.డి.ఎస్. (ఆబ్సెంట్, షిఫ్ట్, డెత్) జాబితా ద్వారా ద్వారా ఓటు దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అక్టోబర్ 1వ తేదీన ప్రచురించబడిన ఓటరు జాబితా ప్రకారమే ముసాయిదా జాబితా తయారు చేయడం జరిగిందని, ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ముసాయిదా ఓటరు జాబితాపై అందిన దరఖాస్తులను, అభ్యంతరాలను పరిశీలించి ఈ నెల 10వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని, జాబితా తయారీలో బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లు సమన్వయంతో పని చేసి స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి,




**మంచిర్యాల జిల్లా రవాణా అధికారి గోపినాథ్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 6, 2026 :**

రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా రహదారి భద్రతా నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా రవాణా అధికారి గోపీనాథ్ తెలిపారు. మంగళవారం ఉత్సవాలలో భాగంగా లక్షట్టిపేట మండల కేంద్రంలోని ట్రినిటీ ఉన్నత పాఠశాలలో ఎం వి ఐ లు సిహెచ్. రంజిత్ కుమార్, ఏ. కిషోర్ చంద్రారెడ్డి ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా రవాణా అధికారి గోపీనాథ్, మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, సురక్షతంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని, రహదారులపై నియంత్రిత వేగంతో మాత్రమే వాహనాలను నడపాలని తెలిపారు. 18 సంవత్సరాల వయసు నిండి అర్హత కలిగిన వారు లైసెన్స్ పొందాలని, వాహనాలకు సంబంధించిన అన్ని ధృవపత్రాలను కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు రోడ్డుపై నడిచేటప్పుడు, బస్సులలో, ఆటోలలో ప్రయాణించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు. రహదారి భద్రత మాస ఉత్సవాలలో భాగంగా పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల బస్సుల ధ్రువపత్రాలు, స్థితిగతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డోన్ డామినిక్, ప్రిన్సిపాల్ జోసెఫ్, సంబంధిత అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం,,





పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించిన శిశు సంక్షమ శాఖ అధికారులు,, జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 6: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని మంచిర్యాల జిల్లా మహిళా అభివృద్ధి శిశు సంక్షమ శాఖ అధికారులు అన్నారు, మంగళవారం రోజున భీమారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బాల్య వివాహాల నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఆర్థిక అక్షరాస్యత నిపుణురాలు విజయ మాట్లాడుతూ బాలవిహాల వల్ల శారీరక మానసిక సమస్యలు తలెత్తుతాయని, విద్యాభివృద్ధికి ఆటంకం కలుగుతుందని అన్నారు, పాఠశాల విద్యార్థులకు బాల్య వ్యూహాలపై వ్యాసరచన పోటీలు పెట్టి పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ కనకలక్ష్మి పాల్గొన్నారు

## స్వచ్ఛత పరిశుభ్రత సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా అవగాహన..






**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

శీతాకాల ప్రత్యేక శిబిరాన్ని సందర్శించిన కళాశాల ప్రిన్సిపాల్ : జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్స్ 1,2,3 ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా నాగిరెడ్డిపల్లి ఏం బావి ఎర్రంబెల్లి గ్రామాలలో నిర్వహిస్తున్న శీతాకాల ప్రత్యేక శిబిరం నాలుగో రోజుకు చేరుకున్నాయి నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జక్క రాఘవేందర్ రెడ్డి ఉంటుందని తెలిపారు. ఈ శిబిరాలను కళాశాల ప్రిన్సిపల్ ఎస్ మల్లేశం సందర్శించడం జరిగింది నాలుగు రోజులు భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామ ప్రజలకు పరిసరాల పరిశుభ్రత మరియు వాతావరణ మార్పు వలన వచ్చి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జెక్క రాఘవేందర్ రెడ్డి మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు

## సాగు ఉత్పత్తి నిర్వహణపై రైతులు అవగాహన కలిగి ఉండాలి ,

**మంచిర్యాల జిల్లా సహకార అధికారి సత్యనారాయణ,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 6, 2026:**

వ్యవసాయ రంగంలో పంట సాగు ఉత్పత్తి నిర్వహణపై రైతులు అవగాహన కలిగి ఉండాలని మంచిర్యాల జిల్లా సహకార అధికారి సత్యనారాయణ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో రైతు ఉత్పత్తిదారుల సంఘాల కార్యకలాపాలపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి వరంగల్ కె. సి. టి. సి. ప్రిన్సిపల్ ఎల్ .యాకూబ్ నాయక్, ప్రధాన శిక్షణదారు భూసరపు శ్రీనివాస్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి సత్యనారాయణ, మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ శిక్షణలో లర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టం, ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్, ఓపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్, మార్కెట్ లింకేజ్, డిజిటల్ లిటరసీ, డ్రోన్ - వ్యాపార కార్యకలాపాలపై





శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని పంట సాగులో అధిక ఉత్పత్తి సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారిక పర్సన్ ఇంచార్జ్ లు, ఎఫ్ పి ఓ ల సి ఈ ఓ లు, అకౌంటెంట్లు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు భూమి కేటాయింపు,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 6:**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల కోసం బెజ్జాల గ్రామంలో ఉన్న ప్రభుత్వ స్థలాలను పరిశీలన చేసి కేటాయించడం జరిగిందని బెజ్జాల సర్పంచ్ వేముల స్రవంతి అన్నారు, బెజ్జాల సర్పంచ్ వేముల స్రవంతి మాట్లాడుతూ మహిళా భవన్, ఆహార ధాన్య ల నిల్వకి భవనం, గ్రామీణుల జీవనోపాధి



కార్యకలాపాలకై భవనానికి స్థలాలను కేటాయించినట్టు వాటికి సంబంధించిన పత్రాలను మండల అధికారులకు అందజేయనున్నట్టు

## త్రిపుర గవర్నర్ గారిని కలిసిన భక్త రామదాసు గారివారసులు కంచర్ల.వెంకటరమణ.

**జనసముద్రం న్యూస్ జనవరి 6 బ్యూరో చీఫ్**

త్రిపుర గవర్నర్ గా!! శ్రీ. నల్ల. ఇంద్రసేనారెడ్డి గారిని ప్రముఖ వాగ్గేయకారు లైన భక్త రామదాసు గారి 11 వ తరం వారసులు శ్రీ కంచర్ల. వెంకటరమణ త్రిపురగవర్నర్ గారిని హైదరాబాదులో కలిశారు.ఈసందర్భంగా భద్రాచలం క్షత్ర విశేషాలు తెలియజేశారు. స్వామివారి ముత్యాలఅక్షంతలు, భద్రాచల క్షత్ర మహత్యం మొదలగునవి గవర్నర్ గౌ..శ్రీ ఇంద్రసేనారెడ్డి గారికి అందించి. శాలువాతో సత్కరించారు.



# ప్రజా పాలనతుంటే కాంగ్రెస్ అభివృద్ధి ధ్యేయం..

~కష్టపడ్డ వారికి ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుంది
~టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

లికాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్ష నటరాజ్ తెలంగాణ పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారి ఆదేశాల మేరకు జిల్లా కమిటీ నిర్మాణం కోసం స్టేట్ వైస్ ప్రెసిడెంట్, అజ్వర్వర్, అశ్వర్ షరీఫ్ గారితో కలిసి కొత్తగూడెం భద్రాచలం జిల్లా కాంగ్రెస్ పార్టీ అజ్వర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ , పాల్గొనడం జరిగింది. ఎంపీ రామసాయం రఘురాం రెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షురాలు దేవి ప్రసన్న సీనియర్ పీసీసీ జనరల్ సెక్రటరీలు దుర్గాప్రసాద్ , ధర్మారావు , సీతారాం యాదవ్ , ఆదివాసి స్టేట్ కమిటీ నెంబర్ అర్జున్ , జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు , ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కలిసి కొత్తగూడెం భద్రాచలం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ఆత్మీయ సమ్మేళన నిర్వహించడం జరిగింది.

/ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ వ్యక్తుల కంటే పార్టీ మిన్న పార్టీ నిర్మాణం జరుగుతూనే ప్రభుత్వం బలంగా ఉంటుంది కాబట్టి కష్టపడ్డ కార్యకర్తలకు సరైన పదవులు ఇస్తామని తెలిపారు

ఈ కార్యక్రమంలో ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ కార్పొరేషన్ ,మున్సిపాలిటీ ఎన్నికలను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో జిల్లా ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క , రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి, సారథ్యంలో ఎంపి



రఘురాం రెడ్డి గారి సారథ్యంలో ఈ కొత్తగూడెం నియోజకవర్గంలో పాటు కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడం కోసం డివిజన్ వైస్ గా మీటింగులు నిర్వహిస్తున్న సందర్భంగా ఈ ఒక్క సమావేశానికి అధ్యక్షత వహిస్తున్నటువంటి ఆరుల ముర ,జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీమతి దేవి ప్రసన్న రాష్ట్ర నాయకులు వేదిక మీద ఉన్న పెద్దలందరూ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ.

ఈ సమావేశానికి కాకుండా జిల్లాకు జిల్లా కమిటీ మండల కమిటీ అబ్జర్వేషన్ కి రావడం జరిగింది జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి దేవి ప్రసన్న ,ఎంపీ రఘురాం రెడ్డి గారిని, ఎమ్మెల్యేను ,సంప్రదించి జిల్లా కమిటీని త్వరలోనే ఈనెల ఎనిమిది తారీకు నియమించాలన్న పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి ఆదేశాల మేరకు ఈ కొత్తగూడెం భద్రాచలం జిల్లాకు విచ్చేయడం జరిగింది కాబట్టి కచ్చితంగా జిల్లా కమిటీ కార్యవర్గాన్ని పెద్దలందరి సమక్షంలో పెద్దలందరి ఆశీర్వాదంతో పిసిసి ఆదేశాల మేరకు గతంలో పార్టీకి సేవలందించిన సీనియర్ నాయకులకు 70 శాతం . పార్టీలోకి కొత్తగా వచ్చిన వారికి కూడా 20 నుండి 30 శాతం సేకరిస్తూ జిల్లా కార్యవర్గాన్ని చేయాలని పిసిసి ఆదేశాలు ఇచ్చారు ,జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి శ్రీ దేవి ప్రసన్న కలిసి జిల్లా కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకోవడం జరుగుతది అదేవిధంగా కార్పొరేషన్ 56 డివిజన్ కూడా



మీరందరూ కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఎవరిని నిర్వహిస్తే వారిని గెలిపించుకొని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి అదేవిధంగా రాహుల్ గాంధీ దేశంలో కేంద్ర ప్రభుత్వం పైన గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం శ్రీచేసిన అవినీతి రాష్ట్ర బడ్జెట్ను తెలంగాణ రాష్ట్రానికి సర్వనాశనం చేశారు ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి సహచర మంత్రులు ఎన్నో కష్టాలు పడే మన సంక్షమ పథకాలను అమలు చేస్తా ఉన్నారు పేదవారు సన్న బియ్యం తినాలని సన్న బియ్యం పథకం ప్రతి పేదోడు ఇందిరమ్మ ఇంట్లో ఉండాలని ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం ఇస్తున్నారు ,500 కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి ధర 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, మహిళలను కోటీశ్వరులు చేయాలన్న మహిళలకు పెద్దపీట వేస్తున్నటువంటి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఈ ప్రభుత్వాన్ని అందరూ ఆశీర్వదించాలని కొత్తగూడెం భద్రాచలం జిల్లా కార్పోరేషన్ లో కూడా అదేవిధంగా ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి మీరు అండదండలుగా ఉండాలని రానున్న తరుణంలో రాహుల్ గాంధీ గారిని ప్రధాని చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పని చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాచమల్ల రమేష్ భువనగిరి మండల పార్టీ అధ్యక్షులు ఎలిమినేట్ కృష్ణారెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు నాకోటి రాము కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## జనవరి 10న తుది ఓటరు జాబితా విడుదల - అదనపు కలెక్టర్ బి.వేణు

~పట్టణాలలో ఓటరు జాబితా పై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్

**జన సముద్రం న్యూస్ : జనవరి 6**
**(పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)**

జిల్లాలో ఉన్న మూడు మున్సిపాలిటీలు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఓటరు తుది జాబితా జనవరి 10న విడుదల చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ డి వేణు తెలిపారు. మంగళవారం అదనపు కలెక్టర్ డి వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్లో మున్సిపాలిటీ లలో ఓటరు జాబితా తయారీ పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ



సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల వారిగా పట్టణాలలో డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను జనవరి 1న విడుదల చేశామని అదనపు కలెక్టర్ తెలిపారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 60 వార్డులు, పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలో 36 వార్డులు, సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 15 వార్డులు, మంతెన మున్సిపాలిటీ పరిధిలో 13 వార్డుల పరిధిలో మొత్తం



2 లక్షల 58 వేల 59 మంది ఓటర్ల తో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా తయారు చేసామని అన్నారు.డ్రాఫ్ట్ ఓటర్ జాబితా పరిశీలించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని వాటిని పరిష్కరించి జనవరి 10 నాటికి తుది ఓటర్ జాబితా విడుదల చేస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ లు వెంకటేష్ , మనోహర్, రాజకీయ పార్టీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## ఆర్థిక, సాంకేతిక అక్షరాస్యత అవగాహన సదస్సు పై కళాజాత ప్రదర్శన

**బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, జనవరి 6, 2026**

– మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బోనకల్ శాఖ వారి ఆధ్వర్యంలో నాబార్డ్ వారి ప్రోత్సాహంతో ఆర్థిక అక్షరాస్యత పై బ్రాంచ్ మేనేజర్, గ్రామ సర్పంచ్ సిహెచ్ కోటేశ్వరరావు, కళాజాత బృందం ఆధ్వర్యంలో మంగళవారం పెద్ద బీరవల్లి గ్రామపంచాయతీలో గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ఏ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ. సామాజిక భద్రతా పథకాలు అయినా ప్రధానమంత్రి



జీవనజ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి మంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పింఛన్ యోజన గురించి, బ్యాంకు ఖాతాల ప్రాముఖ్యత పొదుపు అలవాట్లు, డిజిటల్ లావాదేవీలపై ఏటీఎం వినియోగంపై, ఎస్ ఎస్ జి రుణాలపై వివరాలు, టర్మ్ డిపాజిట్లపై అతిథిగా వడ్డీ అందిస్తున్న వాటి గురించి, తదితర అంశాలపై కళాజాత బృందం రాజమండ్రి వారిచే ప్రజలకు అర్థమయ్యే విధంగా క్షుణ్ణంగా వివరించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో, గ్రామ సర్పంచ్ చింతలచెరువు కోటేశ్వరరావు, బ్యాంకు సిబ్బంది, ఆర్ బిక్షం, గ్రామ దీపికలు రాజకుమారి, సి ఎస్ పి వెంకటేశ్వర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ చొప్పదండి పట్టణ అధ్యక్షునిగా బత్తిని సంపత్

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**

చొప్పదండి పట్టణంలోని ఎస్ఆర్ఆర్ గార్డెన్ లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశంలో చొప్పదండి పట్టణ అధ్యక్షునిగా తెలంగాణ ఉద్యమకారుడు బత్తిని సంపత్ నియమితులయ్యారు. చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ గారు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో చొప్పదండి మున్సిపాలిటీపై బిఆర్ఎస్ జెండా



ఎగరేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథలయ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు ఇప్పనపల్లి సాంబయ్య, మాచర్ల సౌజన్యవినయ్, మండల అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, ప్రస్తుత పట్టణ అధ్యక్షులు లోక రాజేశ్వర్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు కొత్తూరు మహేష్, మాదూరి శ్రీనివాస్, నలుమాచు రామకృష్ణ, మహేశుని మల్లేశం, దండె కృష్ణ, కొత్త గంగారెడ్డి, యండి అజ్జు, అమరగొండ తిరుపతి, యండి జహీర్, కొక్కుల రామ్మోహన్, చెట్టుపెల్లి పద్మ, పెద్దెల్లి అనిల్, పోరండ్ల నితీష్, మావురపు మహేష్, నరేష్ రావణ్, దగడ్ శేఖర్, విలాసారం శ్రీకాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాట

~గ్రామాల్లో పలు విద్యుత్ సమస్యలపై ప్రజా ప్రతినిధులు అధికారుల సమీక్ష

**బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, జనవరి 06:**

మండలంలో బోనకల్, మోటమర్రి గ్రామాలలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామాల్లో కావలసిన మధ్య స్తంభాలు, లూజు లైన్




మరమ్మత్తులు, ఇంద్రమ్మ ఇల్లు పై ఉన్న లైన్లో తొలగించుట, వీధిలైట్ల దీపాలకు కొత్త లైన్లు వంటివి ప్రజా ప్రతినిధులు అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో బోనకల్ సర్పంచ్ బానోత్ జ్యోతి ఉపసర్పంచ్ కొండ, గ్రామ కార్యదర్శి రాజేశ్వరి, విద్యుత్ అధికారులు ఏ ఈ టి.మనోహర్, లైన్ ఇన్స్పెక్టర్ ఏ. వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ లైన్మెన్ బి.రాజేష్, మోటమర్రి సర్పంచ్ మర్రి సురేష్, ఉప సర్పంచ్ బక్క కిరణ్, పంచాయతీ కార్యదర్శి రాకేష్, విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ హరి ప్రవీణ్,సీనియర్ లాయిన్స్పెక్టర్ బి.శేషగిరిరావు, లయన్స్పెక్టర్ పి.రవి, అసిస్టెంట్ లైన్మెన్ క్రాంతి కుమార్, అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జైపూర్ గ్రామ అభివృద్ధికి సహకరించండి,,

పవర్ ప్లాంట్ అధికారులను కోరిన జైపూర్ సర్పంచ్ కూన భాస్కర్,,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 6:**

జైపూర్ గ్రామపంచాయతీకి అభివృద్ధికి, జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ అధికారులు చేయూతనందించాలని జైపూర్ సర్పంచ్ కూన భాస్కర్, జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చెన్నకేశవుల చిరంజీవిని కోరారు, మంగళవారం రోజున పవర్ ప్లాంట్ ఈడి తో సమావేశమై జైపూర్ మండల కేంద్రంలో



చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలు, స్థానిక యువతకు పవర్ ప్లాంట్ లో ఉద్యోగాలు కల్పించాలని కోరారు, ఈ కార్యక్రమంలో జైపూర్ ఉప సర్పంచ్ శ్రావణ్ కుమార్, వార్డు సభ్యులు సతీష్, నవీన్, మంతెన లక్ష్మణ్, అంబల్ల సంపత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, లింగయ్య, శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్ రెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు

## బిర్ల ఐలయ్య అసెంబ్లీలో మాట్లాడుతూ మహిళలకు మహాలక్ష్మ పథకం ద్వారా మహిళలకు ఆనందం చూస్తున్నాం....

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా,:**

అసెంబ్లీ మంగళవారం– శ్రీ బీర్ల అయిలయ్య తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే మహాలక్ష్మ పథకం ద్వారా ఆర్టీసీకి మంచి డిమాండ్ వచ్చిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య మంగళవారం రోజు అసెంబ్లీ లో మాట్లాడారు.

గ్రామాల్లో సరిపోను బస్సులను ఏర్పటు చేయాలన్నారు,ఉమ్మడి జిల్లాలోని యాదగిరిగుట్ట పెద్ద డిపో కావున ఎక్కువ ఎలక్ట్రికల్ బస్సులను కేటాయించాలని కోరారు. గ్రామాల్లో పాఠశాలలకు సెలవులు వచ్చిన సమయంలో బస్సులు నడవటం లేదు, పాఠశాలకు సెలవులు ఉన్నప్పుడు కూడా ఆర్టీసీ బస్సులను నడపాలని కోరారు.

మహాలక్ష్మ పథకంలో ఆర్టీసీ ఉచిత బస్సు సౌకర్యాన్ని మహిళలకు ఏర్పాటు చేయడం వల్ల,ఆర్టీసీ కి మంచి డిమాండ్ ఉందన్నారు. మహిళలు అన్ని సమయంలో ఆర్టీసీబస్సు సేవలను వినియోగించుకుంటున్నారని అన్నారు.కావున యాదగిరిగుట్ట డిపోకు ఎలక్ట్రికల్ బస్సులను అందజేయాలని కోరారు.



తెలంగాణ తిరుపతి యాదగిరిగుట్ట దేవస్థానం కొండపైకి వెళ్లే బస్సుల్లో మహిళలకు మహాలక్ష్మ పథకం వర్తిచటం లేదు,దీని ద్వార నెలకు వచ్చే ఆలయ ఆదాయంలో డిపోకు ఎక్కువ కట్టవలసి వస్తుందని, కొండపైకి వెళ్లే బస్సులో మహిళలకు కూడా మహాలక్ష్మ పథకం వర్తించే లాగా చూడాలన్నారు..ప్రతి గ్రామానికి నూతనంగా ఎలక్ట్రికల్ బస్సులను పునరుద్ధరించాలని కోరారు.గత పది ఏళ్లలో ఆర్టీసీ ధర్నాలు చేసి ఎంతో మంది చనిపోయారు..మన ప్రజాపాలన ప్రభుత్వంలో మహాలక్ష్మ పథకం ద్వారా ఆర్టీసీ లాభాల్లోకి వచ్చి పరిరక్షించి ఆదుకున్నామన్నారు.

## ట్రాక్టర్ ఢీకొని 28 గొర్రెలు మృతి





**జనసముద్రంన్యూస్: లక్షటిపేట: జనవరి 06:**

మండలంలోని సూరారం గ్రామ స్టేజ్ వద్ద జాతీయ రహదారిపై ట్రాక్టర్ ఢీకొని సుమారు 28 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై గోపతి సురేష్ మంగళవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం, నారాయణపేట అశోక్ నగర్ కు చెందిన కర్రెపోలా గజలప్ప తన గ్రామం వద్ద తనకున్న గొర్రెలకు మేత దొరకకపోవడంతో ఆయనకున్న గొర్రెలను పట్టుకొని తిప్పుతూ మేపుతూ ఉంటాడన్నారు. అదే క్రమంలో తనకున్న గొర్రెలను నిన్నటి వరకు దండేపల్లి మండలంలో మేపి వాటిని ఈరోజు మంచిర్యాల వైపు తీసుకెళ్తుండగా లక్షట్టిపేట వైపు నుండి మంచిర్యాల వైపు సిమెంట్ ఇటుకలలోడుతో వస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ తన ట్రాక్టర్ను అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ గొర్రెల మంద పైకి రావడంతో 28 మేకలు అక్కడికక్కడే మృతి చెందాయన్నారు. గొర్రెల యజమాని గజలప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## అవినీతిని తగ్గించే విధంగా వార్త కథనాలు ఉండాలి డిప్యూటీ కలెక్టర్ అండర్ ట్రైనీ వనజ

జన సముద్రం న్యూస్ పత్రిక 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**జన సముద్రం న్యూస్ : జనవరి 6**
**(పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)**

జూలపల్లి మండల తాహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం రోజు డిప్యూటీ కలెక్టర్ అండర్ ట్రైనీ వనజ జన సముద్రం న్యూస్ పత్రిక 2026 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవినీతి జరగకుండా అవినీతిని తగ్గించే వార్తలు రాయాలని ప్రభుత్వ పథకాలు




ప్రజలకు అవగాహన అయ్యే విధంగా వార్తలు రాయాలని వార్తా పత్రికల వలన సమాజంలో చైతన్యం రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన సముద్రం న్యూస్ పత్రిక పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ బొబ్బిలి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన వ్యక్తి అరెస్ట్:

మహబూబాబాద్ టౌన్ సీఐ గట్ల మహేందర్ రెడ్డి.

**మహబూబబాద్ జిల్లా ప్రతినిధి**
**జన సముద్రం న్యూస్ జనవరి 6**

మహబూబాబాద్ ఆర్టీసీ డిపోలో డ్రైవర్ గా పని చేస్తున్న భూక్య సుధాకర్ గత నెల 14వ తేదీన తనయొక్క విధుల్లో ఉండగా, గూడూరు మండలం రాములు తండాకు చెందిన ఆటో డ్రైవర్ ఐన ఎండీ. షారుక్, తండ్రి పేరు ఖాసీం అనే వ్యక్తి తనయొక్క ఆటోను అజాగ్రత్తగా నడిపి ఆర్టీసీ డ్రైవర్ ఐన సుధాకర్ ను వెనుకనుండి ఢీకొట్టగా ఈ విషయమై అడిగినందుకు నిందితుడు ఇష్టంవచ్చినట్లు బూతులు తిట్టి, చేతులతో కొట్టి గాయపరచినాడని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుపై టౌన్ ఇన్స్పెక్టర్ ఆదేశాల మేరకు ఎస్ఐ ఎండీ. అలీం హుస్సేన్ గారు విచారణ జరిపి ఈరోజు నిందితున్ని అరెస్ట్ చేసి జ్యుడిషియల్ కస్టడీ కోసం రిమాండ్ తరలించినట్లు మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలియపరచినారు.



## హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోండి:ఎస్సై సుస్మిత



**జనసముద్రం ,న్యూస్ ప్రతినిధి జనవరి 6**

హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని ఎస్సై సుస్మిత అన్నారు.
మంగళవారం రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా వీరబల్లి పోలీసుల ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్లకార్డులు చేత పట్టుకొని హెల్మెట్ ధరించుదాం ప్రాణాలు కాపాడుకుందాం అంటు నినాదాలు చేసుకుంటూ ర్యాలీగా వచ్చి బస్టాండ్ కూడలి నందుమానవహారంగాఏర్పడిస్థానికులకు,వాహనదారుల కు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై సుస్మిత మాట్లాడుతు ప్రతి వాహనదారుడు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడపాలన్నారు, లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. హెల్మెట్ తలకు రక్షణ కవచమని అది లేకుండా మోటార్ సైకిల్ తోలవద్దని హితవు పలికారు.ద్విచక్ర వాహనదారులు సురక్షతంగా ఇంటికి వెళ్లడమే ప్రధాన ధ్యేయంగా భావించాలని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం ద్వారా ఆకస్మికంగా ప్రమాదం జరిగినపుడు ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చని అన్నారు.
వాహనదారులు వేగాన్ని నియంత్రించుకుంటూ సురక్షతంగా ప్రయాణించాలన్నారు.
తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వడం వలన ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందన్నారు.
వాహనాదారులు తప్పనిసరిగా లైసెన్స్, ఇన్సూరెన్స్ తదితర పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు నిర్లక్ష్యంగా ప్రయాణించకుండా సురక్షతంగా ఇంటికి చేరడం వలన ఇంటిల్లిపాదీ ఆనందంగా ఉంటారని అన్నారు.
ప్రాణం విలువ తెలుసుకొని ప్రయాణించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అజంతుల్లా,ఎన్ఎస్ఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రఘురామయ్య, అన్నమయ్య జిల్లా రోడ్డు సేఫ్టీ కమిటీ సభ్యులు విఆర్డిఎస్ సురేంద్రారెడ్డి, ఏఎస్సై జోసెఫ్,పోలీస్‌సిబ్బంది,కళాశాలసిబ్బంది,వాహనదారులు పాల్గొన్నారు.

## స్క్రాప్ డంపింగ్ ను పరిశీలించిన డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్,పంచాయతీ సెక్రటరీ





**ఏలూరు జిల్లా, పోలవరం మండలం,**
**జనసముద్రం న్యూస్ జనవరి7( ప్రతినిధి):-**

పోలవరం మండలం స్థానిక కొత్త నూతన గూడెంలో నివాసాల మధ్య స్క్రాప్ డప్ చేయడం వల్ల ధ్వని ,నీటి ,వాయు పొల్యూషన్ వలన ఇబ్బందులు పడుతున్నామని నూతన గూడెం గ్రామానికి చెందిన కొణతాల సురేష్,దొరబాబు లు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇచ్చిన ఫిర్యాదు కు పోలవరం అధికారులు స్పందించారు.
సోమవారం డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్, పోలవరం పంచాయతీ సెక్రటరీ లక్ష్మనారాయణ నూతన గూడెంలో స్క్రాప్ వ్యాపారం నిర్వహిస్తున్న రాంబాబు ఇంటి ఆవరణలో స్క్రాప్ డంపింగ్ కు సంబంధించిన ఇనప సామాన్లు, ప్లాస్టిక్, ఎలక్ట్రికల్ వైర్లు, రబ్బరు, టైర్లు, ఖాళీ మద్యం సీసాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు,స్క్రాప్ కటింగ్ సామాన్లు,స్క్రాప్ డప్ ప్రదేశాన్ని పరిశీలించారు. పూర్తి వివరాలను ఉన్నత అధికారులకు తెలియజేసి వారి ఆదేశాలు మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు..

## పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు షేక్ జాన్ సైదా ని కలిసిన కొమెర దుర్గారావు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 6**

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట లో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు షేక్ జాన్ సైదా కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది.

## ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే నల్లమిల్లి చేతుల మీదుగా రూ.37.60 లక్షల అభివృద్ధి పనుల ప్రారంభం పట్టాదారు పాస్‌బుక్స్ పంపిణీ



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,కర్రిదుర్గారెడ్డి, జనవరి:06**

తూర్పుగోదావరి జిల్లా,అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం,బలభద్రపురం గ్రామంలో రూ.37.60 లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను రాజమండ్రిఎంపీ పురందేశ్వరి అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఘనంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా గ్రామంలో రూ.37.60 లక్షలతో నిర్మించిన7సీసీరోడ్లను రాజమహేంద్రవరం ఎంపీ శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. రోడ్ల అభివృద్ధితో గ్రామ ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు అందుబాటులోకి వస్తాయని నాయకులు తెలిపారు.అలాగే సబ్సిడీ ద్వారా రూ.4 లక్షల వ్యయంతో నిర్మించిన రెండు గోశాల షెడ్‌లను కూడా ప్రారంభించారు. పశుసంవర్ధకానికి ఈ గోశాలలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.తదుపరి మీ భూమిఉమీ హక్కు కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ,ఎమ్మెల్యేలు రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్‌బుక్స్‌ను రైతులకు అందజేశారు.భూమి హక్కులు స్పష్టంగా ఉండడం రైతులకు భద్రతను కల్పిస్తుందని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అనపర్తి నియోజకవర్గ కూటమి నాయకులు, బిక్కవోలు మండల కూటమి నాయకులు, బలభద్రపురం గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పచ్చని పల్లెల్లో అభివృద్ధి బాటలే లక్ష్యం..!





**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జనవరి 06**

పచ్చని పల్లెల్లో అభివృద్ధి బాటలు వేయడమే లక్ష్యమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. మంగళవారం రెంటచింతల మండలంలో సూడిగాలి పర్యటన చేసిన ఆయన ముందుగా మండల కేంద్రంలో రూ. 2.30 లక్షలతో నూతనంగా నిర్మించిన మిని గోకుల షెడ్లను ఆయన ప్రారంభించారు. అనంతరం పాలువాయి గ్రామాల్లో రూ. 4.40 లక్షతో నిర్మించిన మిని గోకుల షెడ్లను ప్రారంభించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తరువాత గ్రామంలో వేర్వేరు ప్రాంతాల్లో రూ. 15 లక్ష ప్రభుత్వ నిధులతో నూతనంగా వేయించిన తాగునీటి బోరు మోటర్లను స్విచ్ ఆన్ చేసి ఆయనప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్బీఆర్‌సీఈలో దివంగత శ్రీ గోగులమూడి సత్యనారాయణ రెడ్డి మరియు దివంగత శ్రీ కుడుములు తిమ్మారెడ్డి స్మారకార్థం శిలాఫలక ఆవిష్కరణ.

**జనసముద్రం ,న్యూస్ ప్రతినిధి: (మైలవరం) జనవరి 6**

లకిరెడ్డి బాలిరెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (ఎల్బీఆర్‌సీఈ) యాజమాన్యం ఆధ్వర్యంలో,
కళాశాల అభివృద్ధికి ఎనలేని సేవలందించిన మాజీ సెక్రటరీ ఉ కరస్పాండెంట్ అయిన దివంగత శ్రీ గోగులమూడి సత్యనారాయణ రెడ్డి మరియు మాజీ డైరెక్టర్ ఉ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అయిన దివంగత శ్రీ కుడుములు తిమ్మారెడ్డి వారి స్మారకార్థంగా శిలాఫలక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.
ఈ కార్యక్రమంలో యాజమాన్య సభ్యులు, ప్రముఖ అతిథులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు మరియు శ్రేయోభిలాషులు విశేషంగా పాల్గొన్నారు. శిలాఫలకాలను డా. లకిరెడ్డి హనిమి రెడ్డి మేనేజింగ్ ట్రస్టీ ఉఎల్‌బీఆర్‌సీటీ, మరియు లకిరెడ్డి జయప్రకాశ్ రెడ్డి , కోఉఫౌండర్, వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా ఇరు దివంగత నాయకులు ఎల్బీఆర్‌సీఈ అభివృద్ధికి అందించిన విశిష్ట సేవలను స్మరించుకుంటూ, వారి కుటుంబ సభ్యులను ఆహ్వానించి ఘనంగా సత్కరించి నివాళులు అర్పించారు.
ఈసందర్భంగాదివంగతగోగులమూడిసత్యనారాయణ



రెడ్డి సేవలను స్మరిస్తూ వక్తలు ప్రసంగించారు. కళాశాల అభ్యున్నతికి ఆయన చేసిన అహర్నిశల కృషిని, అలాగే గోగులమూడి కుటుంబంతో లకిరెడ్డి కుటుంబానికి ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. రైతు బిడ్డగా, స్నేహశీలిగా, నిరంతర కృషీవలుడిగా, అలుపెరుగని శ్రామికుడిగా, కర్మయోగిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా మైలవరం గ్రామానికి కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చిన లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల, డా. లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, డా. లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ హై స్కూల్, అలాగే ఇండోర్ స్టేడియం నిర్మాణాల్లో ఆయన చేసిన సేవలు అనితర సాధ్యమని తెలిపారు.
అదేవిధంగాశ్రీలకిరెడ్డిజయప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ, దివంగత కుడుములు తిమ్మారెడ్డి కళాశాల పరిపాలన, ఎలక్ట్రికల్, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అనేక రంగాల్లో చురుకుగా పాల్గొని ఎల్బీఆర్‌సీఈ అభ్యున్నతికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఆయనను ఎల్లప్పుడూ లి“ఎల్బీఆర్‌సీఈఐరన్‌మ్యానులిగాగుర్తుంచుకుంటామని భావోద్వేగంతో తెలిపారు.
యాజమాన్య సభ్యులు మాట్లాడుతూ,
ఈ శిలాఫలకాలు దివంగతుల సేవలకు చిరస్థాయీ గుర్తులుగా నిలిచి, భవిష్యత్ తరాలకు ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. అధ్యాపకులు మరియు సిబ్బంది తమ అనుభవాలను పంచుకుంటూ, ఇరు నాయకుల మార్గదర్శకత్వం, అంకితభావాన్ని స్మరించుకున్నారు.
ఈ కార్యక్రమంలో కళాశాల ప్రెసిడెంట్ శ్రీ జి. శ్రీనివాస రెడ్డి శ్రీ లకిరెడ్డి సిద్ధార్థ్ గోగులమూడి సాంబశివారెడ్డి , డాక్టర్ కుడుముల విక్రమ్ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు, లకిరెడ్డి విజయలక్ష్మ , కళాశాల ప్రిన్సిపాల్ డ్రా..అప్పారావు అలాగే వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధితో పేదలకు ఆపన్నహస్తం. -మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్.

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి:(మైలవరం)జనవరి 6:**

అనారోగ్యానికి గురై కష్టాలలో ఉన్న పేదలకు సీఎం సహాయనిధి ఆపన్నహస్తంగా నిలుస్తోందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్. తెలిపారు.
విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను, ఎల్.ఓ.సిలను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌లబ్ధిదారులకుమంగళవారంఅందజేశారు. వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. సీఎం చంద్రబాబు సందేశ పత్రాలను కూడా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ విజయవాడ రూరల్ మండల పరిధిలో 7 గురికి రూ.3.97 లక్షలు, ఇబ్రహీంపట్నం మండలంలోని 5 గురికి రూ.2.36 లక్షలు తాజాగా మంజూరు అయినట్లు స్పష్టం చేశారు.
తాజాగా మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు1485 మందికి రూ.12.29 కోట్ల ముఖ్యమంత్రిసహాయనిధినిఅందజేసినట్లువెల్లడించారు. తాజాగా నియోజకవర్గంలో 79 మందికి రూ.87 లక్షల సీఎంఆర్ఎఫ్ మంజూరు అయినట్లు వెల్లడించారు. వీటిలో 38 మందికి రూ.21.20 లక్షలు రీ ఎంబర్స్ మెంట్ చెక్కులు కాగా, 41 మందికి రూ.65.80 లక్షలు ఎల్.ఓ.సీల రూపంలో మంజూరు అయినట్లు వివరించారు. వీటిని



సద్వినియోగం చేసుకుని అందరూ ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు.
ఉత్తమ కార్యకర్తగా ప్రసంశ పత్రం పొందిన వీరాస్వామిని ఘనంగా సత్కరించి, ప్రత్యేకంగా అభినందించారు.ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్టలో జిల్లా ఇన్చార్జ్ మంత్రి సవితమ్మకి ఘన స్వాగతం

- ఇన్చార్జి మంత్రి సవితమ్మకు వినతిపత్రాలు
- ఒంటిమిట్ట మండలానికి 30 గ్రామాల నీటి స్కీమ్‌పై వినతులు
- డ్వాక్రా మహిళల జీతాల పెంపుపై చర్చ

**ఒంటిమిట్ట,జనసముద్రంన్యూస్, జనవరి 6:**

జిల్లా ఇన్చార్జ్ మంత్రి సవితమ్మకు మంగళవారం సాయంత్రం ఒంటిమిట్టలో ఘన స్వాగతం లభించింది. ఒంటిమిట్ట కోదండ రామాలయం వెనుకవైపు జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో మండల తెలుగుదేశంపార్టీనాయకులు,కార్యకర్తలు బాణసంచా కాలుస్తూ ఉత్సాహంగా స్వాగతం పలికారు.
ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు నినాదాలతో హోరెత్తించి,నాయకత్వానికి సంఘీభావం తెలిపారు.
కడప జిల్లా ఇన్చార్జి మంత్రి సవితమ్మ కు తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులు రెడ్డికి రాజంపేట నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో ఒంటిమిట్ట మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు కలిసి పలు కీలక అంశాలపై వినతులు సమర్పించారు.
ఈ సందర్భంగా ఒంటిమిట్ట మండలంలోని 30 గ్రామాలకు నీటి పంపిణీ స్కీమ్ను తక్షణమే అమలు



చేయాలని కోరుతూ ప్రత్యేక వినతిపత్రి అందజేశారు. వేసవిలో తాగునీటి సమస్య తీవ్రంగా మారుతున్న నేపథ్యంలో శాశ్వత పరిష్కారం చూపాలని మంత్రికి వివరించారు.
అలాగే డ్వాక్రా మహిళల జీతాలు పెంచాల్సిన అవసరం, స్వయం సహాయక సంఘాల బలోపేతం, మహిళలకు ఉపాధి అవకాశాల విస్తరణపై చర్చ జరిగింది. మండలంలో పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులపై కూడా దృష్టి సారించాలని కోరుతూ దాదాపు పది వినతిపత్రాలు సమర్పించారు. ఎంపీపీ లక్ష్మదేవి, జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి, బొబ్బిలి రాయుడు, బుజ్జి, ఎస్వీ రమణ, ఈశ్వరయ్య, వీరాంజనేయ, శ్రీనివాసరెడ్డి, శరత్ రెడ్డి, శివారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, చంద్రపాల్, వెంకటరెడ్డి, రాజారెడ్డి, రామసుబ్బారెడ్డి, రోశయ్య, బాలకృష్ణ, చౌడయ్య, లక్ష్మనారాయణ రెడ్డి, రాజాబాబు,



మల్లికార్జున, జై సింహారెడ్డి, శివరామిరెడ్డి, చిన్న పుల్లయ్య, కొండారెడ్డి, పెంచలయ్య, సుబ్బనరసయ్య, శ్రీనివాసులు, వెంకటేశు, ఎల్లయ్య, మల్లేష్ యాదవ్, పిచ్చయ్య యాదవ్, నాగరాజా, నరసింహ, రవి, సుబ్బయ్య, పాటయ్య, రాజంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నాయుడు ,శివ నారాయణ చౌదరి ,సుబ్రహ్మణ్యంనాయుడుశ్రీనివాసరాజు,కుడుములూరు రమణ, చెన్నయ్య, జానకి పెద్ద రమణ ,నరసింహులు ,బాబయ్య,బాలకృష్ణ,చంద్ర, ఆది, చంటి, డాక్టర్ జిలాని, భాష, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.
ప్రభుత్వ అధికారులు ఎంపీడీవో సుజాతమ్మ, వెటర్నరీ డాక్టర్ ఏడి ఉమా, ఏపీవో శివశంకర్ రెడ్డి, ఏపీఎం అశోక్ రెడ్డి, ఏవో రామసుబ్బారెడ్డి హాజరయ్యారు.

## రైతు కష్టాన్ని దోచుకున్న దొంగ జగన్ రెడ్డి ..!

- ల్యాండ్ టైటిలింగ్ పేరుతో రైతు ఆస్తిపై కన్ను..!
- రాజముద్రతో భూమిపై పూర్తి హక్కులు..!
- కృత్రిమ యూరియా కొరతను సృష్టిస్తే చర్యలు తప్పవు..!
-ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి..!

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జనవరి 06**

రైతు కష్టాన్ని దోచుకున్న దొంగ పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి విమర్శించారు. మంగళవారం మండల పరిధిలోని పశర్లపాడు గ్రామంలోని రైతులకు రాజముద్ర తో కూడిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై.., రైతులకు నూతన పాసు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైసిపి ఐదేళ్ల పాలనలో రైతులను అన్ని విధాలుగా మోసం చేశారని ఆరోపించారు. ల్యాండ్ టైటిలింగ్ పేరుతో జగన్ రెడ్డి లక్షల ఎకరాల రైతుల భూములను కొట్టేయాలని కుట్ర పన్నారని చెప్పారు. పట్టదారు పాసుపుస్తకాలపై జగన్ బొమ్మ, నవ రత్నాల ప్రచారం వంటివి ముద్రించి.., వ్యవసాయ లక్ష్యలకు తిలోదకాలు వదిలారని ఎద్దేవా చేశారు. రైతు సంక్షమం కోసం ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం అందిస్తున్న 33 రకాల



పథకాలను వైసీపీ రద్దుచేసి, రైతుల కష్టాన్ని అపహాస్యం పాలు చేశారని మండిపడ్డారు. ఏడాదినర కూటమి ప్రభుత్వ హయంలో రద్దయిన పథకాలన్నీ పునరుద్ధరించటం జరుగుతుందని చెప్పారు. ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తీసుకొచ్చి,
భూ సమస్యలపై క్షత్రస్థాయిలో చెక్ పెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని వివరించారు. విత్తనం నుంచి పంట గిట్టుబాటు ధర వరకు రైతుకు ఎక్కడ ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిత్యం సమీక్షలు జరిపి, రైతును రాజునుచేసేందుకుకూటమి ప్రభుత్వం శ్రమిస్తుందని చెప్పుకొచ్చారు.

**కృత్రిమ యూరియా కొరతను సృష్టిస్తే చర్యలు తప్పవు..!**

కృత్రిమ యూరియా కొరతను సృష్టిస్తే.., ఎవర్నీ



ఉపేక్షంచేది లేదని ఎమ్మెల్యే జూలకంటి హెచ్చరించారు. మండలాలు వారీగా మార్క్ ఫెడ్, మార్కెట్ యార్డులు, రైతు సేవా కేంద్రాలు, గ్రోమోరు కేంద్రాల్లో యూరియా, ఇతర ఎరువులు పుష్కలంగా ఉన్నాయన్నారు. యూరియా అధిక ధర అమ్మినా.., నల్లబజారులకు తరలించినా.. వ్యవసాయశాఖ అధికారులు బాధ్యత వహించాల్సి వస్తోందని ఆయన సూచించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 30 నుంచి40శాతం అధిక మొత్తంలో నియోజకవర్గానికి ఎరువులనుప్రభుత్వంకేటాయించిందని వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో గురజాల ఆర్డీవో మురళీ, తహశీల్దార్ మేరీ కనకం , కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్త మృతి.. పార్టీకి తీరని లోటు : ఎమ్మెల్యే



**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జనవరి 06**

హఠాత్ మరణంతో మృతి చెందిన టిడిపి కార్యకర్త అందాలపల్లి కృష్ణ భౌతిక దేహానికి మంగళవారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. టీడీపీ కార్యకర్త మృతి పార్టీకి తీరని లోటు అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మృతి చెందిన టిడిపి కార్యకర్త కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందంటూ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు.

## పల్నాడు జిల్లా ను రహదారి ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి : కలెక్టర్ కృతికా శుక్లా



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట,జనవరి 6:**

ఏపీ లోని పల్నాడు జిల్లాను రహదారి ప్రమాద రహిత జిల్లా గా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలకు పిలుపు నిచ్చారు.

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్బంగా మంగళవారం ప్రత్యేక కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్బంగా రహదారి భద్రత పై అవగాహన కల్పించే గోడ పత్రికలు, కరపత్రాలు కలెక్టర్ ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ రహదారి ప్రమాదాలు ప్రధానంగా నిర్లక్ష్యం, అధిక వేగం, హెల్మెట్‌లు, సీట్‌బెల్టులు వాడకపోవడం వంటివి కారణమవుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల్లో రహదారి భద్రతపై చైతన్యం పెంచడం చాలా అవసరమని, దీనికోసం ప్రభుత్వ విభాగాలన్నీ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు డ్రైవింగ్ చేయకూడదని, చిన్నపిల్లలకు రెండు చక్రాల వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులకి సూచించారు. విద్యార్థుల్లో రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు విద్యాశాఖ ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిఏ అధికారి, మోటార్ వాహన శాఖ అధికారులు, పోలీస్ అధికారులు, ట్రాఫిక్ సిబ్బంది, ఆర్‌టిఏ సిబ్బంది పాల్గొన్నారు.

## దర్జీపల్లిలో 'మీ భూమిఉమీ హక్కు' ఈఉపాస్‌బుక్ పంపిణీ





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జనవరి 6:**

దర్జీపల్లి గ్రామంలో 'మీ భూమిఉమీ హక్కు' కార్యక్రమంలో భాగంగా ఈఉపాస్‌బుక్ పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి తహసీల్దార్ దామోదర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అర్హులైన రైతులకు ఈఉపాస్‌బుక్‌లు అందజేశారు.

ఈ సందర్భంగా జెడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి, బొబ్బిలి రాయుడు, ఎంపీపీ ప్రతినిధి బుజ్జి, ఎస్వి రమణ, మాజీ సర్పంచ్ నరసింహులు, యూనిట్ ఇంచార్జ్ ఎల్ల యాదవ్ చంద్రపాల్, ఈశ్వరయ్య, సుబ్బరాయుడు, మహీం, వీఆర్వో అంజి, పెన్న పేరు గ్రామ సర్వేయర్, వీఆర్‌ఏలు ఇతర రెవెన్యూ అధికారులు

ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తహసీల్దార్ దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ భూమి హక్కుల పరిరక్షణలో ఈఉపాస్‌బుక్‌లు కీలక పాత్ర పోషిస్తాయని,రైతులువాటినిసద్వినియోగంచేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## క్షత్ర పురవీధుల్లో ఊరేగిన శ్రీనివాసుడు.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జనవరి 6 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి క్షత్రంలో ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకొని ఉభయ దేవేరులు, గోదాదేవితో శ్రీవారు మంగళవారం క్షత్ర పురవీధుల్లో ఊరేగారు. తిరువీధి సేవ భక్తులకు నేత్రపర్వమైంది. తొలుత ఆలయ ఆవరణలో తొళక్క వాహనంపై స్వామి, అమ్మవార్లతో పాటు గోదాదేవి ఉత్సవమూర్తులను ఉంచి అర్చకులు ప్రత్యేక పుష్పాలంకరణ చేసి హారతులిచ్చారు. అనంతరం శ్రీవారి వాహనం ఆలయ ప్రధాన రాజగోపురం మీదగా క్షత్ర పురవీధుల్లో గజలక్ష్మ, అశ్వాముతో మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి గ్రామోత్సవం కనుల పండువగా జరిగింది. భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో స్వామివారి ని దర్శించారు. తిరువీధి సేవ అనంతరం ఆలయ ప్రధాన కూడలిలోని ధనుర్మాస మండపంలో స్వామి , అమ్మవార్లకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులిచ్చారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## రాజముద్ర తో ఉన్న పట్టాదారు పాసు పుస్తకాలు రైతులకు అందజేసిన ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి






**జనసముద్రంన్యూస్,మాచర్ల రూరల్, జనవరి 6**

సమగ్ర సంస్కరణలతో వ్యవసాయాభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మంగళవారం మాచర్ల మండల పరిధిలోని జమ్మలమడక గ్రామంలో నిర్వహించిన రాజముద్ర తో కూడిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ప్రభుత్వం నూతనంగా ప్రింట్ చేసిన పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు ఆయన అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., రాజముద్రలో ఉన్న రాజసం దోపిడిదారుడైన జగన్ రెడ్డి కి ఎలా తెలుస్తోందని ప్రశ్నించారు. ఐదేళ్ల పాలనలో ప్రచారం పిచ్చితో పొలం గట్ల సర్వే రాళ్ల పై తన ఫోటో వేసుకొని.., రైతుల భూములను తాకట్టుపెట్టాలని చూశారని ఆరోపించారు. పట్టాదారు పాసు పుస్తకాల పై జగన్ ఫోటోలు, నవరత్నాలను ప్రచారం చేస్తూ.., రైతు లక్ష్యలకు తూట్లు పొడిచారని విమర్శించారు. ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తో భూములపై ప్రజలకు పూర్తి స్థాయిలో హక్కులు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాచర్ల తహశీల్దార్ కిరణ్ కుమార్, ఎంపీడీవో ఫణికుమార్ నాయక్, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసముద్రం న్యూస్ క్యాలెండర్లను ఆవిష్కరించిన ద్వారకాతిరుమల దేవస్థానం చైర్మన్.



జన సముద్రం న్యూస్ క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న చైర్మన్.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జనవరి 6 ద్వారకాతిరుమల.**

ఏలూరు జిల్లా రిపోర్టర్ రమేష్ చైర్మన్ వారి కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి జనసముద్రం న్యూస్ 2026 వ సంవత్సరం క్యాలెండర్‌ను రాష్ట్రంలో రెండవ దేవాలయలయైన ప్రముఖ పుణ్యక్షత్రం ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ అనువంశిక ధర్మకర్త శ్రీ శ్రీ శ్రీ రాజా బహదూర్ జమిందార్ సురానేని వెంకట సుధాకర్ రావు మరియు వారి తనయుడు అనువంశిక ధర్మకర్త నివృతరావు చే క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రజలకు శుభాలు, జయాలు, సంతోషం, సిరిసంపదలతో ఆయురారోగ్యాలు కలగాలని ఆయన పేర్కొన్నారు. జనసముద్రం న్యూస్ పేపర్ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షంచారు.

## వ్యవసాయంలో సంస్కరణలే కూటమి ధ్యేయం..!

**-గోకుల షెడ్ల నిర్మాణంలో జమ్మలమడక ఆదర్శం..!**
**-ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి..!**





**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జనవరి 06**

సమగ్ర సంస్కరణలతో వ్యవసాయాభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని జమ్మలమడక గ్రామంలో నిర్వహించిన రాజ ముద్రతో కూడిన పట్టదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. నూతనంగా ప్రింట్ చేసిన పట్టదారు పాసు పుస్తకాలను రైతులకు ఆయన అందజేశారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..,**

రాజముద్రలో ఉన్న రాజసం దోపిడిదారుడైన జగన్ రెడ్డి ఎలా తెలుస్తోందని ప్రశ్నించారు. ఐదేళ్ల పాలనలో ప్రచారం పిచ్చితో పొలం గెట్ల సర్వే రాళ్లపై తన ఫోటో వేసుకుని.., రైతుల భూములను తాకట్టుపెట్టాలని చూశారని ఆరోపించారు. పట్టదారు పుస్తకాలపై జగన్ ఫోటోలు, నవ రత్నాల ప్రచారం చేస్తూ.., రైతు లక్ష్యలకు తూట్లు పొడిచారని విమర్శించారు. ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తో భూమిలపై ప్రజలకు పూర్తి స్థాయిలో హక్కులు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని చెప్పారు.

**గోకుల షెడ్ల నిర్మాణంలో జమ్మలమడక ఆదర్శం..!**

గోకుల షెడ్ల నిర్మాణాల్లో నియోజకవర్గ స్థాయిలో జమ్మలమడక ఆదర్శంగా నిలుస్తోందని ఎమ్మెల్యే జూలకంటి రైతులను అభినందించారు. రూ. 11.50 లక్షల ప్రభుత్వ నిధులతో ఒకే రోజు నూతనంగా నిర్మించి ఐదు గోకుల షెడ్లను తాను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అలానే కూటమి ప్రభుత్వం పశు గ్రాసం సాగుకు కూడా నిధులు కేటాయిస్తోందని, ఈ అవకాశాన్ని పాడి పరిశ్రమ రైతులు సద్వినియోగం చేసుకోవాని కోరారు.

ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కిరణ్ కుమార్, ఎంపీడీవో ఫణికుమార్ నాయక్, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్రదర్ జోసఫ్ తంబివర్ధంతి వేడుకలు పెద్దవుటపల్లి నవదిన ప్రార్ధనలు మూడవ రోజు







**గన్నవరం జనవరి6 జనసముద్రం ప్రతినిధి సురేష్**

పెద్దవటపల్లి కృష్ణాజిల్లా ఉంగుటూరుమండలం దైవ సేవకుడు బ్రదర్ జోసఫ్ తంబి 81 వ వర్ధంతి మహోత్సవాల సందర్భంగా మూడవరోజు రెవ. ఫాదర్ జోజి అనిల్ బాబు సుత్తి ఓఎఫ్‌ఎం టోపీ, రెక్టర్ ( సెయింట్ ప్రాన్సిస్ కాలేజి, జనంపేట) దివ్య బలి పూజ సమర్పించారు. విశ్వాసము క్రైస్తవ జీవితము అనే అంశం పై ప్రసంగిస్తూ పరిశుద్ధ గ్రంథం లో విశ్వాసం కనపరచిన పునీతులు, వ్యక్తుల గురించి వివరిస్తూ వారి విశ్వాసం వలన, వారు పొందుకొనిన అద్భుతాలు స్వస్థతలు గురించి వివరించారు. ప్రతి క్రైస్తవుని జీవితం విశ్వాసంలో కొనసాగాలని, విశ్వాసం లో కొనసాగిన ప్రతి ఒక్కరి జీవితం మరొకరికి ఆదర్శం అవుతుందని తెలియచేశారు. బ్రదర్ జోసఫ్ తంబి క్రీస్తు యెడల గొప్ప విశ్వాసి అని కొనియాడారు. తాను నమ్ముకున్న విశ్వాసాన్ని ఇతరులకు ఆదర్శం గా చూపించారు. ఆయన జీవించిన విశ్వాస జీవితమే నేడు అనేక మందిని సమాధి వద్దకు నడిపిస్తోందని, ఆయన మధ్యస్థ ప్రార్ధనల ద్వారా ఎన్నో మేలు స్వస్థతలు మనం పొందుకుంటున్నామని తెలియచేశారు. మూడవరోజు నవదిన ప్రార్ధనలో వ్యాధిగ్రస్తుల కొరకు ప్రత్యేక ప్రార్ధనలు చేసారు. ఈ రోజు కొనియాడిన కల్దరారో నగర్ వారి కోసం ప్రార్ధించారు. రెవ. ఫాదర్ గొన్నూరి ఏసుపాదం ఓఎఫ్‌ఎం టోపీ, మరియు కొప్పుల. కుమార్ రాజు గురుత్వ పట్టాభిషేక వార్షికోత్సవం సందర్భంగా కేకు కట్ చేశారు. గురువు, కన్యాస్త్రీలు, సంఘస్తులు శుభాకాంక్షలు తెలియచేశారు.

చివరిగా దివ్యబలిపూజ సమర్పించిన ఫాదర్ జోజి అనిల్ కుమార్ సుత్తి , వార్షికోత్సవం జరుపుకుంటున్న ఇరువురు గురువులను తంబి పుణ్యక్షత్రం రెక్టర్ జోసఫ్ పాలడుగు, విచారణ గురువులు అభిలాష్ గోపు మరియు సహాయక గురువులు కలిసి సన్మానించారు.

## దాంట్ల. మానస పుట్టినరోజు సందర్భంగా జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం లో అన్నదానం ముందస్తు సంక్రాంతి పండుగ ను తలపించేలా మానస పుట్టినరోజు పండుగ



**రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ జనవరి 06**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంఓబులవారిపల్లిమండలంపెద్దఓరంపాడు గ్రామపంచాయతీపాపిరెడ్డి పల్లె గ్రామస్తులు మరియు నివాసులు ఎన్.ఆర్.ఐ. దాంట్ల శంకరయ్య, దాంట్ల. పెంచలమ్మ దంపతుల ద్వితీయ కుమార్తె దాంట్ల. మానస పుట్టినరోజు సందర్భంగా దాంట్ల. మానస, అక్క దాంట్ల. సందీప , తండ్రి దాంట్ల. శంకరయ్య /ఎన్ఆర్ఐ/, తల్లి దాంట్ల. పెంచలమ్మ, కుటుంబ సమేతంగా దాంట్ల. మానస, సొంత గ్రామం లో వెలసి ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం లో మానస పుట్టినరోజు ఆశ్రమంలో అందరి ఆకలి తీర్చాలని ప్రతి సంవత్సరం మానస పుట్టినరోజును ఆశ్రమం లో అందరి ఆకలి తీరుస్తూ గొప్ప మానవత్వం చాటుకుంటున్నారు.

ఆశ్రమం స్థాపించిన రోజు నుండి ప్రతి సంవత్సరం మానస పుట్టినరోజు ఆశ్రమం లో అందరి కోసం ప్రత్యేక అన్నదానం జరిపిస్తూ ఎంతో మంది ఆకలి తీరుస్తున్న మానస పుట్టినరోజు వేడుకలు ఆశ్రమం లో అందరికీ ముందస్తు సంక్రాంతి పండుగ తలపించే విధంగా అందరి ఆకలి తీరుస్తున్నారంటూ ఆశ్రమంలో ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ కుమారి, దాంట్ల. మానస పుట్టినరోజు సందర్భంగా ప్రతి ఒక్కరూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మానస తల్లిదండ్రులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు.

06.01.2026 న మూడు పూటలా ప్రత్యేక అన్నదానం జరిపించారు ఆశ్రమం డైరెక్టర్ లోకేష్ బాబు ఆధ్వర్యంలో వర్కింగ్ మేనేజర్ దట్టం. రఘురామయ్య, వంట ఏజెన్సీ ఆర్గనైజర్ ముంతాజ్ బీబీచాన్, ప్రభుత్వ పాఠశాల మాజీ విద్యా కమిటీ చైర్మన్ చంద్రమ్మ ఆధ్వర్యంలో జరిపించారు

ఇలాగే సమాజంలో ప్రతి ఒక్కరు పుట్టినరోజులకు పెళ్లిరోజులకు ఇతర ఏ శుభకార్యాలకైనా అన్నదానం జరిపించదలచిన వారు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆశ్రమ బృందం తెలిపారు. 9703105755,9030068619, 7382868619,8501005384,9440883354.

## కుర్నుతల అగ్రహారంలో రాజముద్ర తో కూడిన రైతు పాస్ బుక్కులు పంపిణీ చేసిన తాసిల్దార్ క్రాంతి కుమార్, టిడిపి శ్రేణులు



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జనవరి 6**

లక్కిరెడ్డిపల్లి మండలం, కుర్నూతల గ్రామంలోని సచివాలయము నందు రాజముద్ర తో రైతు ఫోటో వున్నా భూమి పాస్ బుక్కులను నరహరభట్లపల్లి, సోమభట్లపల్లి రైతులకు తాసిల్దార్ క్రాంతి కుమార్, టిడిపి శ్రేణులు అందించడం జరిగినది

**తాసిల్దార్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతుల పాస్బుక్కుల పంపిణీ కార్యక్రమంలో అందరూ పాల్గొనిఎవరి పాస్బుక్కులు వాళ్ళు తీసుకోవాల్సిందిగా కోరుచున్నాను అందుబాటులో లేనటువంటి రైతులు కు మా సిబ్బంది మీ ఇంటి వద్దకే వచ్చి మీ పాస్బుక్కులు అందజేస్తారని తెలియజేశాడు ఎవరికైనా భూ సమస్యలు ఉన్న ఆన్లైన్ సమస్యలు ఉన్న ప్రస్తుతం జరుగుతున్న రీ సర్వేలో సరి చేసుకోవాలని సూచించాడు ఇంకా సమస్యలు ఎవరైనా ఉన్నవారు అర్జీలించి సరిచేసుకోవాలని తెలిపారు.

రాజముద్రతో కూడిన రైతు పట్టాదార్ పాస్ పుస్తకాలు అందించిన వారిలో టీడీపీ రాష్ట్ర ముదిరాజ్ సాధికార కమిటీ సభ్యులు మండ్ల రామాంజనేయులు, వీఆర్వో లక్ష్మ కాంతమ్మ,వేల్పుచర్ల ఓబుల్ రెడ్డి, వైయస్ రమణ, వేముల మల్లికా ర్జున, జై.మోహన్, పవన్ కుమార్, యోగాంజనేయులు తదితరులు ఉన్నారు.



## రామాపురం మండల కేంద్రం నుండి బీదవండ్లపల్లి రోడ్డు ప్రారంభం మంత్రి మండిపల్లి చొరువతో రోడ్డు పనులు పూర్తి

**రామాపురం జనసముద్రం న్యూస్ జనవరి 6**

గత 20సంవత్సరాలుగా రామాపురం నుండి బీదవండ్లపల్లి రోడ్డు 100 మీటర్లు మట్టి రోడ్డు గుంతలతో ఉండటం మరియు పలు సమస్యలు ఉండటంతో ఆ పనులను ఎన్ని ప్రభుత్వాలు మారినా ఫలితం శూన్యం కానీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అని తెలిసి ఆ రోడ్డు పనులను వెంటనే పనులు ప్రారంభించడం జరిగింది. ఎన్నో ఏళ్లుగా ఉన్న ఆ సమస్యలను పరిష్కరించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి కి బీదవాండ్లపల్లి, సరస్వతిపల్లె, ఉడుమువారిపల్లిప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# అనపర్తి రైల్వే స్టేషన్‌లో జన్మభూమి ఎక్స్‌ప్రెస్ హాల్ట్ ప్రారంభం
## దశాబ్దాలనాటి కల నెరవేరింది..



**జనసముద్రంన్యూస్:అనపర్తి,కర్రిదుర్గారెడ్డి, జనవరి:06**

తూర్పుగోదావరాజిల్లా అనపర్తి మరియు చుట్టుప్రక్కల ప్రాంత వాసుల దశాబ్దాల కలను సాకారం చేస్తూ అనపర్తి రైల్వే స్టేషన్‌లో జన్మభూమి ఎక్స్‌ప్రెస్ హాల్ట్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి, అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆశేష ప్రజానీకం సమక్షంలో పచ్చజెండా ఊపి రైలును ప్రారంభించారు.

ఉదయం 7.30 గంటల నుంచే భారీ సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, రైల్వే ప్రయాణికులు రైల్వే స్టేషన్ వద్దకు చేరుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

జన్మభూమి ఎక్స్‌ప్రెస్ హాల్ట్ ప్రారంభాన్ని పురస్కరించుకుని దేవి చౌక్ నుండి అనపర్తి రైల్వే స్టేషన్ వరకు కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ ర్యాలీగా కదిలారు.

పచ్చజెండాతో చారిత్రక ఘట్టం దశాబ్దాలుగా అనపర్తి మరీయు సమీప ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న రైల్వే హాల్ట్ కలను నెరవేర్చుతూ జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌కు పచ్చజెండా ఊపిన ఘట్టం చారిత్రకంగా నిలిచింది.

ఈ కార్యక్రమంలో ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

అనంతరం రైల్వే స్టేషన్ బయట నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రసంగిస్తూ అనపర్తి అభివృద్ధికి మరిన్ని రైల్వే సదుపాయాలు తీసుకురావడమే లక్ష్యమని తెలిపారు.

ఈ సందర్భంగా ఎంపీ పురందేశ్వరి జన్మభూమి ఎక్స్‌ప్రెస్ హాల్ట్ మంజూరు చేయడంలో సహకరించిన రైల్వే మంత్రికి,ప్రధాని నరేంద్ర మోదీకి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

జన్మభూమి ఎక్స్‌ప్రెస్ హాల్ట్ ప్రారంభంతో ఆనందోత్సాహాలు వెల్లివరిస్తూ ఎంపీ, ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కూటమి నాయకులు, అభిమానులు, గ్రామస్థులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎంపీ పురందేశ్వరిని కూటమి నేతలు, మహిళా శక్తి సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. అలాగే ఎంపీ, ఎమ్మెల్యేలను వైజాగ్ రెడ్డి అసోసియేషన్ సభ్యులు, వీరులమ్మ ఆటో యూనియన్ సభ్యులు, అనపర్తి నియోజకవర్గకూటమి నాయకులు ఘనంగా సత్కరించారు.

జన్మభూమి ఎక్స్‌ప్రెస్ హాల్ట్ ప్రారంభం అనపర్తి ప్రాంతానికిరవాణాసౌకర్యాల్లో నూతన అధ్యాయానికి నాంది పలికిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# భక్తులు కోరిన కోర్కెలు తీర్చే... గొప్ప మహిమాన్వితుడు పరమేశ్వరుడు.

**-దక్షణ కాశీగా ప్రసిద్ధిగాంచిన హేమావతి క్షత్రం...**
**-భక్తుల కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం.**
**-విశ్వంలోనే మరెక్కడ లేనివిధంగా ఈ క్షత్రంలో భిన్నంగా వెలిసిన శివుడు.**
**-మానవ రూపంలో వెలిసిన హేంజేరు సిద్దేశ్వరుడు..**
**-నోలంబోరాజు కుమార్తె హేమావతి.**
**-ఆధ్యాత్మిక కేంద్రానికి నెలవు హేమావతి.**
**-ఆ రాజు కుమార్తె పేరునే హేమావతి గ్రామంగా నామకరణం.**
**- ఆ ఆలయం 11వ శాతాబ్దంలో చోళులు నిర్మితం...**







**కుందుర్పి, జనవరి 6,జనసముద్రం న్యూస్**

భక్తులు కోరిన కోర్కెలు తీర్చే గొప్ప మహిమాన్వితుడుగా హెంజేరు సిద్దేశ్వర స్వామి వెరిజల్లుతున్నాడు అనడంలో అతిశక్తి లేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే పుట్టపర్తి జిల్లాలోని మడకశిర నియోజకవర్గ పరిధిలోని అమరాపురం మండలంలోని హేమావతి గ్రామం కలదు.

ఈదేవాలయంను సినీయరు పాత్రికేయుడు ఆదివారం ఆలయంను సందర్శించి పరిశీలించి , అత్యంత ఘనచరిత్ర అతి పురాతన ఆలయం పై జనసముద్రందినపత్రికప్రత్యేకకధనంను పాఠకులకు అందిస్తున్నాం.

ఈ క్రమంలోనే మన దక్షణ భారతదేశంలోనే దక్షణ కాశీగా ప్రసిద్ధిగాంచిన హేమావతి హేంజరు సిద్దేశ్వర స్వామి క్షత్రం అతి పురాతనమైనది వెలసినది. ఆధ్యాత్మిక కేంద్రానికి అనంతపురం పుట్టపర్తి ఉమ్మడి జిల్లాలకు హేమావతి సిద్దేశ్వర స్వామి ఆలయం నెలువుగా నిలిచింది.

ఈ నేపథ్యంలో ఏ దేవాలయంలోనైనా శివుడు లింగోద్భవ రూపంలో గర్భగుడిలో వెలిసి ఉంటాడు. కానీ ఇక్కడ అందుకు భిన్నంగా వెలిశాడు. ప్రపంచంలోనే మరెక్కడా లేని విధంగా ఈ శైవ క్షత్రంలో మానవ రూపంలో శ్రీ హెంజేరు సిద్దేశ్వరుడు అర పద్మసనం వేసుకోని బేటాయించి కాలు పైన కాలు వేసుకుని అధిష్టించినట్టు భక్తులకు కొలువుదీరేలా దర్శనమిస్తాడు.

ఈ ఆలయంను 11వ శాతాబ్దంలో చోళ రాజులు సుందరంగా నిర్మించారు. ఆనాడు నోలంబ రాజకు సంతానం లేమితో సతమతం అవగా ఆ స్వామి వారిని తనకు సంతాన భాగ్యం కల్పించితే నీకు మరెక్కడ లేని విధంగా సుందరమైన శివాలయం నిర్మిస్తానని స్వామి వారిని వేడుకొనెల మొక్కును వేడుకొన్నారు. ఆయనకు నోలంబ రాజకు ఆడబిడ్డ సంతానం భాగ్యం కల్పించారు శ్రీ సిద్దేశ్వర స్వామి వారు. ఆ ఆడబిడ్డ పేరును హేమావతిగా నామకరణం చేశారు. అందుకే ఆ గ్రామానికి హేమావతి అని నామకరణం చేశారు.ఈ ఆలయం పచ్చదనంతో పరిడెల్లితూ ,సుందరమైన విశాలమైన ప్రాంగణంలోనే కళ్యాణకట్ట కొలను కలదు. ఈ కొలనులో ఎవరైనా భక్తులు పుణ్య స్థానం ఆచరిస్తే సర్వరోగాలు నయనం అవుతాయని భక్తులలో గట్టి నమ్మకం కలదు. శివరాత్రి పర్వదినాలలో స్వామి వారి జాతర మహోత్సవాలు వారం రోజుల పాటు అత్యంత వైభవపీతంగా బ్రహ్మ రధోత్సవం మహొత్సవాలు లో బాగంగా రథోత్సవం జరుగుతుంది. అగ్నిగుండంలో రైతులు పండించిన పంటలను కాస్త గుండంలో వేసినచో వారి పంటలు బాగా పండుతాయి అని విశ్వాసం భక్తుల్లో ఉంది.

ఈ ఆలయంలో దోడ్డేశ్వర, సోమేశ్వర, విరూపాక్షశ్వర, మల్లేశ్వర, సిద్దేశ్వర ,ఇలా పెద్ద పెద్ద శివుడు లింగోద్భవ మూర్తి రూపంలో పరమశివుడు వెలిశాడు.ఆనాడుకొన్నిశివలింగాలు ప్రతిష్టించడానికి సమయపాలనదాటిపోవడంతోఆలయ ప్రాంగణంలో ప్రతిష్టకు నోచుకోని విధంగా నిలిచిపోయాయి.

ఈ స్వామివారికి ఎదుట సుందరమైన సహజ సిద్ధమైన నల్లటి నంది విగ్రహాలను సహజ సిద్ధంగా కళ వుట్టిపడేలా వెలసడం సూపర్లను విశేషంగా కట్టిపడేస్తాయి. ఆలయంలో ఉప ఆలయంలో చేవెళ్లమ్మ అమ్మవారు విగ్రహం వెలసినది.

ఈ అమ్మవారిని భక్తులు భక్తిశ్రద్ధలు నియమ నిష్ఠితో పూజించి కొలిచిన వారికి వారి ఇంటిలో పాములు, తేళ్ళు ,విష పురుగులును కనుమరుగు అవుతాయిన్న గొప్ప మహిమాన్విత రాలుని . తద్వారా 32వేల సీమ రాజ్యానికి ఆనాడు హేమావతి రాజధానిగా వేదికగా నిలిచేలా విరాజిల్లుతోంది. అదేవిధంగా కుందుర్పి మండలంలోని మలైనూరు గ్రామంలో పంచలింగాల ఆలయంను హేంజారు సామ్రాజ్యంలో అపార ఘన చరిత్ర కలిగిన అతి పురాతన మైన ఈ ఆలయం కొనసాగింది.

ఈ సిద్దేశ్వర స్వామి రథోత్సవం జాతర బ్రహ్మోత్సవాలును తిలకించడానికి తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ,తమిళనాడు, కర్ణాటక రాష్ట్రం నుంచి విశేష వేల సంఖ్యలో భక్తులు ఇక్కడికి విచ్చేస్తారు. ఏదిఏమైనారాష్ట్రస్థాయిలోప్రాధాన్యతసంతరించుకోన్న ఈ హేమవతి దివ్య క్షత్రం భవిష్యత్తులో మరింత పురోభివృద్ధిచెందాలనిమనమందరం కోరుకొందాం..

# మున్సిపాలిటీ ఎన్నికలలో ఎగిరేది గులాబీ జెండానే

**- మున్సిపాలిటీలను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ దే**
**- చొప్పదండి మునిసిపాలిటీ అభివృద్ధికి 120 కోట్ల నిధులు మంజూరు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వందే**
**- నియోజకవర్గ కేంద్రంలో అభివృద్ధి చెయని కాంగ్రెస్ ప్రభుత్వం**
**- కాంగ్రెస్ మోసపూరిత 420దొంగ హామీలు ఇచ్చి గద్దెనెక్కరు**
**- పట్టణంలో నిర్మాణం చేస్తున్న సెంట్రల్ లైటింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి**
**- చొప్పదండి పట్టణంలో విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**



**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**

రాబోయే మునిసిపాలిటీ ఎన్నికలలో ఎగిరేది గులాబీ జెండానే అని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ధీమా వ్యక్తం చేశారు. మంగ ళవారం చొప్పదండి పట్టణంలోని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మున్సిపాలిటీలకు పట్టణ ప్రగతి ద్వారా అనేక నిధులు వెచ్చించి మున్సిపాలిటీలను అభివృద్ధి చేసిన ఘనత కేసిఆర్, కేటీఆర్ కే దక్కుతుందని కొనియాడారు. మేజర్గ్రామపంచాయతీ ఉన్న చొప్పదండినిబీఆర్ఎస్ ప్రభుత్వం లో మున్సిపాలిటీగా మారిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో చొప్పదండి పట్టణంలో వంద పడకల ఆసుపత్రి, సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం, పాత వెదురుగట్ట రోడ్డు నిర్మాణం, పట్టణంలో అమృత స్కీం పథకం, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్, పట్టణ ప్రగతి ద్వారా రూ.120 కోట్ల నిధులతో అభివృద్ధి చేశామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 420 దొంగ హామీలు ఇచ్చి గద్దెనెక్కారని, ఒక్క ఉచిత బస్సు తప్ప ఏ హామీ కూడా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్ప రాష్ట్రంలో ఏ ఒక్క నియోజకవర్గంలో అభివృద్ధి చేయలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం యూరియా కొరత లేకుండా చూసామని మళ్లీ గతంలో మాదిరిగానే ఇప్పుడు రైతులు యూరియా కోసం చెప్పులు లైన్లో పెట్టే పరిస్థితి మళ్లీ వచ్చిందని ఆందోళన చెందారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్కరికైనా రాష్ట్రంలో కళ్యాణలక్ష్మ తులం బంగారం ఇచ్చారా అని ప్రశ్నించారు.

చొప్పదండి మునిసిపాలిటీలో ఇందిరమ్మ చీరలు ఎందుకు పంపిణీ చేయలేదని ప్రశ్నించారు. ఎన్నికలు వస్తేనే ప్రజలు గుర్తుకు వచ్చి పంపిణీ చేస్తారా అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జీవోలు ఇచ్చుడు కాకుండా అభివృద్ధి చేసి చూపించామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు అండదండలతో చొప్పదండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలిపామని అన్నారు.

చొప్పదండి నియోజకవర్గం లో చిరకాల వాంఛ అయిన సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులు బీఆర్ఎస్ ప్రభుత్వం పనులు చేపట్టామని,

కాంగ్రెస్ ప్రభుత్వం మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్‌నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి మున్సిపాలిటీలో మళ్లీ గలాబీ జేండా ఎగురవేస్తామని అన్నారు .

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల, పట్టణ నాయకులు లోక రాజేశ్వర్ రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

# యువనేత నారా లోకేష్ స్ఫూర్తితో ముందుకు సాగుతాం
## గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి.






**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**జనవరి 6 ద్వారకాతిరుమల.**

మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళగిరిలోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం భోగి ఎస్టేట్స్లో నిర్వహిస్తున్న ఎం.పి.ఎల్ ఉ 4 సీజన్ క్రికెట్ పోటీలు ఉల్లాసభరితంగా కొనసాగుతున్నాయి.

మంగళవారం 17వ రోజు జరిగిన క్రికెట్ పోటీలను తిలకించేందుకు గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేకంగా విచ్చేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులను అభినందించి, క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షంచారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ**

యువనేత, మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో యువత క్రీడలు, ఆరోగ్యం, నాయకత్వ లక్షణాల దిశగా ముందుకు సాగడం ఆనందకరమన్నారు. మంగళగిరి ప్రాంతంలో క్రీడలకు ప్రాధాన్యత పెంచే విధంగా ఇలాంటికార్యక్రమాలుయువతకుప్రోత్సాహాన్నిస్తామన్నారు ప్రీమియర్ లీగ్ వంటి పోటీలు యువ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసే వేదికలుగా నిలుస్తాయని, భవిష్యత్తులో మరిన్ని క్రీడా కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# బిక్కవోలులో సైబర్ క్రైమ్, కోడిపందాలపై అవగాహన సదస్సు



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి, జనవరి:06**

తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు గ్రామంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం సాయంత్రం బిక్కవోలు ఎస్ఐ, బిక్కవోలు తహసిల్దార్ ఆధ్వర్యంలో బిక్కవోలు కొత్తపేట గ్రామ ప్రజలతో అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సదస్సులో బిక్కవోలు ఎస్ఐ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సైబర్ క్రైమ్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకూడదని సూచించారు. అలాగే మహిళా రక్షక్ సేవలు, 112 అత్యవసర సేవల వినియోగం గురించి వివరించారు. రాబోయే సంక్రాంతి పండుగ నేపథ్యంలో కోడిపందాలు పూర్తిగా నిషేధమని, వాటి నిర్వహణకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అనంతరం బిక్కవోలు తహసిల్దార్ మాట్లాడుతూ, సంక్రాంతి సమయంలో గానీ ఇతర సమయాల్లో గానీ జూదాలు, కోడిపందాలు, పేకాట వంటి వాటి నిర్వహణ చట్టరీత్యా నిషేధంలో ఉన్నాయని స్పష్టం చేశారు. గతంలో ఇలాంటి కేసుల్లో ఉన్న వారిని బైండ్ ఓవర్ చేయడం జరుగుతుందని, నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే జైలుకు పంపడం ఖాయమని తెలిపారు.

# కేశవరెడ్డి కి నూతన సంవత్సర (2026) శుభాకాంక్షలు
## తెలియజేసిన మహిళా టీడీపీ నాయకులు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 6 :**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణ టీడీపీ సీనియర్ నాయకులు యెనుముల కేశవరెడ్డి కి నూతన సంవత్సరం సందర్భంగా మాచర్ల పట్టణానికి చెందిన టీడీపీ మహిళా నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించినూతనసంవత్సరశుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ 10వ వార్డు టీడీపీ మహిళా నాయకురాలు వేముల మంగమ్మ, మంజుల సునీత పలువురు మహిళా నాయకులు పాల్గొన్నారు.



# గుడివాడ హోమియోపతీ హాస్పిటల్ ( ఆర్. ఆర్. ఐ) రిటైర్డ్ ఎంప్లాయ్ హవాలి




**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జనవరి.06.**

గుడివాడ హోమియోపతీ హాస్పిటల్ ఆర్. ఆర్. ఐలో అన్ని తనై తన హవా నడిపిస్తున్న ఒక్క రిటైర్డ్ ఉద్యోగి ప్రతి పనిలో లంచాలు తీసుకుంటున్న తనకి ఉన్న అధికారాన్ని అడ్డుపెట్టుకుని మిగతా అధికారులను తన గుప్పెట్లో పెట్టుకుని వారితో అనేక తప్పుడు పనులు చేపిస్తున్న ఈ రిటైర్డ్ ఉద్యోగి. ఈయన చేసే పనులు ఎలాగా ఉన్నాయి అంతే మనోడు నుంచో అంతే నుంచోవాలో కూర్చో అంతే కూర్చోవాలి ఈ విధంగా ఆర్ఆర్ఐలో ఉన్న అందరు అధికారులను తన గుపేట్లో పెట్టుకుని తన పదవి నుంచి తను రిటైర్ అయిన సరే గుడివాడ హోమియోపతీలో తన హవాని ఏ మాత్రం తగ్గానివ్వడం లేదు ఈ మహానుభావుడు. దీనిపై తదుపరి కథనం పూర్తి వివరాలతో ఇంకొక రెండు రోజులలో మన సంచికలో అందించడం జరుగుతుంది.

# నా భూమిని కొందరు కాజేయాలని చూస్తున్నారు
## వికలాంగుడు ముప్పాల వెంకటరామరాజు



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జనవరి 6**

లక్కిరెడ్డిపల్లి మండలం లక్కిరెడ్డిపల్లి గ్రామం గద్దెగుండ్ల రాచపల్లి నివాసి అయిన ముప్పాల వెంకట రామరాజు S/O వెంగమ రాజు కు వారసత్వంగా వచ్చిన భూమి కలదు, ఆ భూములలో కొంతమంది వారసులం అంటూ, విక్రయం అంటూ మరికొంతమంది అక్రమంగా పాసుపుస్తకాలు పొందినారు అని వాపోయాడు , 30-5-2005న మా గ్రామ విఆర్ఓ గా పనిచేసిన సరోజమ్మ పదవీ విరమణ పొంది ఉన్నారు అయితే ఆమె పేరుతో2008 సంవత్సరములలో పాసుపుస్తకాలు ఫోర్జరీ చేసుకొనిచేసి తర్వాత వచ్చిన ఎమ్మార్వో విఆర్వోలు ఆన్లైన్ సమయాన ఎలాంటి రికార్డు చూడకుండా యధాతథంగా ఆన్లైన్ చేసి మాకు అన్యాయంచేసిఎలాంటి విచారాన లేకుండా చేశారు, ఈ విషయంపై 2014 సంవత్సరమున అప్పటి తెలుగుదేశం గవర్నమెంట్ రెవెన్యూ మినిస్టర్ కేఈ కృష్ణమూర్తి కి ఈ సమస్యను పరిష్కరించమని విన్నవించిన మేరకు అప్పటి ఆర్డీవో అయినా జయరాముడు కి తెలియజేసిన అప్పటి స్థానిక ఎమ్మార్వో అయినా శ్రీరాములు నాయక్ ఎలాంటి స్థానిక విచారణ లేకుండా అన్యాయంగా అక్రమ దారులకే వస్తాది అనిచెప్పి నాకు అన్యాయం చేయడం జరిగింది, తర్వాత ఈ విషయం గురించి జిల్లా కలెక్టర్ కి రాయచోటి రెవెన్యూ డివిజనల్ అధికారి కి, స్థానిక ఎమ్మార్వో గార్లకు అనేకమార్లు విన్నవించిన అక్రమ దారులకే మద్దతు తెలిపి నాకు అన్యాయం చేయడం జరిగింది, ఈ విషయం గురించి రాష్ట్ర జనసేన పార్టీ కార్యాలయం నుండి కూడా ఈ సమస్యపై తెలియజేయడం జరిగింది . ఇంతవరకు ఎలాంటి కదిలి కాలేదు, అదేవిధంగా ప్రస్తుతం లక్కిరెడ్డిపల్లి గ్రామ భూ సర్వే జరుగుతున్న సందర్భంగా మాకు వచ్చినటువంటి వారసత్వంగా వచ్చినభూములనుమాకుసర్వేచేసిఇప్పించవలసింది గా కోరుతున్నాము, అలా కాని పక్షంలో డిస్ప్యూట్ నందు పెట్టవలసిందిగా స్థానిక జిల్లా కలెక్టర్ ని, జాయింట్ కలెక్టర్ ని, స్థానిక జిల్లా సర్వేయర్ ని, స్థానిక ఎమ్మార్వో ని కోరడమైనది, అని తెలియజేశాడు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# సల్లగా గ్రామాన్ని రక్షంచే దేవతే శక్తి స్వరూపిణి సవారమ్మ..

-నాటి బెస్తరుల పల్లి.. నేటి బెస్తరపల్లి.
-గ్రామ దేవతలు శివుడు, విష్ణువు, బ్రహ్మ యొక్క దేవేరులు.
-గ్రామ దేవతలను ఎప్పుడు అలక్షం చేయవద్దు.
-100 సంవత్సరాల అనంతరం సవరమ్మ జాతర మహోత్సవాలు.
-జాతర తిలకించడానికి వేల సంఖ్యలో హాజరుకాకుండా భక్తజనులు.
-జాతరకు ఏర్పాట్లు అన్ని సర్వసిద్ధం...



కుందుర్పి, జనవరి 6, (జనసముద్రం న్యూస్)
మండల పరిధిలోని బెస్త పల్లి గ్రామ నడివడ్డన గ్రామాన్ని ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా, గ్రామంలో దుష్టశక్తుల సంచరించకుండా, గ్రామ ప్రజలను సంరక్షణను కల్పించే కల్పవల్లిగా బెస్తరపల్లి గ్రామ దేవత సవరమ్మ దేవత మూర్తిని విరజల్లుతుంది అనడంలో సందేహం లేదు.

గ్రామ దేవతలు త్రిమూర్తులైన శివుడు, విష్ణువు ,బ్రహ్మ యొక్క దేవేరులుని భక్తులు నమ్ముతారు. గనుకఅర్ధనారీశ్వరుని రూపంలో ఉండే అమ్మవారులే గ్రామదేవతలు. ఈ దేవాలయం 103సంవత్సరాల క్రితం సవరమ్మ ఆలయం నిర్మించినట్టు గ్రామ పెద్దలు గ్రామస్తులచే సమాచారం తెలిసింది. ఆలయం తూర్పు ముఖ దిశగా ముఖధారం వెలిసి, గర్భగుడి, సుందరమైన ఆలయ శిఖరం రెండు ,ప్రాకారాలతో అత్యంత సుందరంగా రూ, లక్షలును వెక్కించి ఆధునిక కాలానికి అనుగుణంగా వివిధ రంగు రంగుల రంగులతో శోభాయ మానంగా నిర్మితం చేయడం విశేషం. ఇక్కడ అశ్వం పైన కొలువు దీరిన సవారమ్మ దేవి విగ్రహం మూర్తికి ప్రతి మంగళవారం ,శుక్రవారంలో గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను అర్చకులచే నిర్వహిస్తారు. గత 103 ఏళ్ల క్రితం తిరిగి రెండు సారి అంగరంగ వైభవంగా సవారమ్మ జాతర మహోత్సవాలను అంగరంగ వైభవపేతంగా గ్రామ ప్రజలు వేల లక్షలు వెచ్చించి నిర్వహించ తలపెట్టారు.అమ్మవారినిభక్తిశ్రద్ధలతో నియమనిస్టితో పూజిస్తే పంటలు బాగా పండుతాయి అని ,కుటుంబంలో సుఖశాంతులు నెలకొంటాయని, గ్రామంలో ఎలాంటి వ్యాధుల ప్రభావలవని భక్తులలో గట్టి విశ్వాసం కలగదు ..గ్రామ దేవత చాలా శక్తివంతమైన మైనది. ఇతరులు ఎవరు గ్రామంలో ప్రవేశించిన తోలత గ్రామదేవత అనుమతి తీసుకుని రావాలి. సాధారణంగా మహిళ శ్రీ రూపంలో ఉండే గ్రామ దేవత పొలమెర్ల తో వెలిసి ఉంటుంది. ఆ గ్రామస్తులు ఆరాధ్య దైవంగా వెరిజల్లుతున్న ఆదిశక్తి అమ్మవారికి ప్రతిరూపంగా నిలిచిన సవారమ్మని భక్తిశ్రద్ధలతో నియమని స్థితితో కొలిచితే వారికి కొంగు బంగారం గా గొప్ప మహిమాన్వితరాలుగా కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా విరజల్లుతుంది సవారమ్మ అనడంలో అతిశయోక్తి లేదు. గ్రామదేవతలు 101 మంది మారమ్మ ,మైసమ్మ, కుందుర్పమ్మ, ముత్యాలమ్మ, కనకదుర్గమ్మ, పోలేరమ్మ, ఎల్లమ్మ, వివిధ నామాల పేరుతో వెలిసి ఉంటారు. గ్రామ దేవత సవారమ్మ చరిత్ర ఆమె మూలాలు మరియు స్థానికుల కథనాలు ఆధారంగా మారుతూ ఉంటాయి. గ్రామ దేవత సవరమ్మ చరిత్ర అనేది ఒక నిర్దిష్ట కథనం కంటే గ్రామాల కథమేరకు గ్రామాన్ని రక్షంచే శక్తి స్వరూపంగా పోతురాజుల సోదరిగా పార్వతి దేవి అంశంగా కొలవబడే గ్రామ దేవతల సమూహంలో ఒక భాగం. ఆమె ఆయా గ్రామాలలో మహమ్మరి వ్యాధుల నుంచి రక్షణ కల్పించే తల్లిగా పంటలను కాపాడే దేవతగా విరుజల్లుతుంది. కానీ

సాధారణంగా గ్రామ దేవత గ్రామాన్ని రక్షంచే గ్రామ రక్షకరాలుగా పంటలను పశువులను కాపాడే శక్తిగా రోగాల నుండే రక్షంచే తల్లిగా, సవారమ్మ గ్రామస్తులు ఆరాధ్య దైవంగా పూజిస్తారు. ముఖ్యంగా పోతురాజులతో గ్రామదేవతలు అమ్మవారు అనుబంధంకలిగిఆదిశక్తిగాఅంశంగావ్యవహరిస్తారు. సవారమ్మ వారి చరిత్ర నేపథ్యంలోకి వెళితే గ్రామ పెద్దలు తెలిపిన కథనం ప్రకారం ఇలా. గత వందేళ్లకు పైగా క్రితం బెస్తరపల్లి గ్రామంలో వరస కరువులు, అంటూ వ్యాధులు, ప్రబలడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాంటి సమయంలో గ్రామానికి రక్షణగా కాపలాగా నిలవాలని సవరమ్మ వారు గ్రామ దేవతగా వెలిసినదిని విశ్వాసం. అప్పటినుంచి ఇప్పటిదాకా గ్రామంలో శాంతి సౌభాగ్యాలు నెలకొన్నయని స్థానికులు చెబుతున్నారు. తెలుగు గ్రామాల పేరులో సాధారణంగా పల్లె అనే పదం చివరన కొనసాగుతూ వస్తుంది. పల్లె అంటే నివాస ప్రాంతం అని అర్థం. స్థానిక మాటలు గ్రామ పేర్లపై భాషాపరమైన విశ్లేషణ ఆధారంగా చూస్తే బెస్తర, బెస్తర్లనేవారు ఆనాడు కలరు .బెస్తరపల్లి అనగా. ఒక కాలంలో ఈ ప్రాంతంలో నివాసించిన కులం బెస్తర వృత్తి వర్గం కుటుంబం పేరు కావచ్చని భావిస్తారు. ఆ వర్గానికి చెందిన ప్రజలు ఎక్కువగా నివసించిన ప్రాంతం కాగా. బెస్తరులు పల్లి. బెస్తరపల్లిగా కాలక్రమమైన రూపాంతరం చెందేలా మారిందని చరిత్రకారులు అభిప్రాయం. గ్రామ దేవత విశిష్టత. ఆమె గ్రామానికి ప్రత్యేక రక్షకరాలు గ్రామ ప్రజలు శ్రేయస్సు ఆరోగ్యం ధన సంపద కాపాడుతుంది. వ్యాధులు కరువు ప్రకృతి విపత్తుల నుండి గ్రామాన్ని సంరక్షస్తుంది. ఇది స్థానిక సంప్రదాయాలలో ముఖ్య భాగంగా కలదు. గ్రామ దేవతలు అంట వ్యాధులు రాకుండా ,దుష్టశక్తులు , క్షుద్ర శక్తులు గ్రామంలోకి ప్రవేశించకుండా సదా సేవలో గ్రామ దేవతల సంరక్షణ కల్పిస్తారు. ప్రతి ఏటా అమ్మవారికి జాతర చేసి ఆమెకు నైవేద్యం సమర్పిస్తారు.

## గ్రామంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు
### సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రత్యేక శుభ్రత చర్యలు

బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, డిసెంబర్ 6, 2026:
బోనకల్ గ్రామంలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ కొండ ఆదేశాల మేరకు పంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు.


పిచ్చి చెట్లను దగ్గరుండి శుభ్రం చేయిస్తున్న ఉప సర్పంచ్ బానోతు కొండ

ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రధాన వీధులు, కాలనీలు, రహదారుల వెంట పేరుకుపోయిన చెత్తను తొలగించారు. అలాగే డ్రెయిన్లలో నిలిచిపోయిన మురుగును శుభ్రం చేసి నీరు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకున్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. పారిశుద్ధ్య సిబ్బంది నిరంతరం పనిచేస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్నారు. ఈ పనులతో గ్రామ పరిసరాలు శుభ్రంగా మారుతున్నాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.
ఈ సందర్భంగా ఉపసర్పంచ్ బానోతు కొండ మాట్లాడుతూ.. గ్రామాన్ని ఆరోగ్యవంతంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మీ వీధి కి వచ్చే పంచాయితీ ట్రాక్టర్ లోనే వేయాలని కోరారు. పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

## నైపుణ్యాభివృద్ధికి IFHE, IICT చేతులు కలిపాయి





- సంయుక్త పరిశోధన, ఇంటర్న్‌షిప్‌లు, నైపుణ్య శిక్షణలకు మార్గం
- భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాభివృద్ధిపై దృష్టి

శంకర్ పల్లి,(జనసముద్రం న్యూస్ జనవరి06)
హైదరాబాద్‌కు చెందిన ది ఐసీఫాయ్ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ (IFHE) మరియు సీఎస్ఐఆర్ ఆధ్వర్యంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (IICT), హైదరాబాద్ మధ్య విద్య, పరిశోధన, నూతన ఆవిష్కరణలు మరియు నైపుణ్యాభివృద్ధి రంగాల్లో పరస్పర సహకారాన్ని పెంపొందించేందుకు అవగాహన ఒప్పందం (MoU) కుదిరింది.ఈ ఒప్పందం ద్వారా రెండు సంస్థలు సంయుక్త పరిశోధన కార్యక్రమాలు, విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన శిక్షణలు, వర్క్‌షాప్‌లు, సెమినార్లు మరియుసదస్సులనుసంయుక్తంగా నిర్వహించనున్నాయి. అలాగే అధ్యాపకులు, పరిశోధకుల మధ్య అకాడమిక్ సహకారం మరింత బలోపేతం కానుంది.ఈ సహకారం విద్యా నాణ్యతను మెరుగుపరచడమే కాకుండా, పరిశోధనల ద్వారా సమాజాభివృద్ధికి గణనీయంగా దోహదం చేస్తుందని IFHE,IICT ప్రతినిధులు తెలిపారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు2026 : అశ్వారావుపేటలో హెల్మెట్ అవగాహన బైక్ ర్యాలీ

జనసముద్రంన్యూస్. జనవరి 6
భద్రాద్రికొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట :
జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలుఉ2026 సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు అశ్వారావుపేట పట్టణంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించడం ఎంత కీలకమో తెలియజేయడానికి భారీ హెల్మెట్ అవగాహన బైక్ ర్యాలీ నిర్వహించారు.
ఈ ర్యాలీ అశ్వారావుపేట పట్టణ సెంటర్ నుంచి ప్రారంభమై, ప్రధాన వీధుల గుండా సాగుతూ భద్రాచలం రోడ్డులోని శ్రీశ్రీ ఫంక్షన్ హాల్ వరకు కొనసాగింది. ర్యాలీలో పాల్గొన్న పోలీసులు, యువకులు, వాహనదారులు హెల్మెట్ ధరించి, రోడ్డు భద్రత నినాదాలతో ప్రజలను చైతన్యపరిచారు. "హెల్మెట్ మీ ప్రాణ రక్షణ", "ట్రాఫిక్ నిబంధనలు పాటిద్దాం ఉ ప్రాణాలు కాపాడుకుందాం రోడ్డు భద్రత మన బాధ్యత" వంటి నినాదాలు



ఆకట్టుకున్నాయి.
ఈ సందర్భంగా అశ్వారావుపేట సీఐ పి. నాగరాజు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో అత్యధికంగా ప్రాణ నష్టం ద్విచక్ర వాహనదారులకే జరుగుతోందని తెలిపారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం వల్ల తల గాయాలతో ప్రాణాలు కోల్పోయే ఘటనలు అధికంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరిస్తే ప్రమాద సమయంలో తలకిగాయాలు తగ్గి ప్రాణ రక్షణ సాధ్యమవుతుందని వివరించారు.

**ఎస్సై టి. యయాతి రాజు మాట్లాడుతూ,**
వాహనదారులు కేవలం హెల్మెట్ మాత్రమే కాకుండా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం, వేగ నియంత్రణ పాటించడం, సిగ్నల్స్ గౌరవించడం వంటి ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి దారితీస్తుందని హెచ్చరించారు.
జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించనున్నట్లు పోలీసులు తెలిపారు.
ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రోడ్డు భద్రత నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట పోలీస్ శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది, స్థానిక యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. .









Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram